


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 20 జూన్ 2025 పేజీలు 12

# రైట్ రూట్ జాన్ తానై

- చేయి తడిపితే రాంగ్ రూట్ అయినా ఓకే
- టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి లీలలు,,?
- ఆడిందే ఆట...పాడిందే పాట అన్నట్లుగా చైన్ మెన్ హవా...?



చార్మినార్, మేజర్ న్యూస్: జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ పరిధిలోని ఫలక్ నామా సర్కిల్ అక్రమ కట్టడాలకు నిలయంగా మారింది. ఈ అక్రమకట్టడాల విషయంలో హైకోర్ట్, నగర కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఆగ్రహం వ్యక్తంచేసినా పరిస్థితిలో మార్పు రావడంలేదు. ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ అనుమతులు సులువుగా మంజూరయ్యేందుకు చర్యలు తీసుకొంటున్నా టౌన్ ప్లాన్ అధికార్లు మాత్రం కరుణించడంలేదు. ఫలక్ నామా సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న ఓ సెక్షన్ అధికారి ఓ ఛైన్ మెన్ సహాయ సహకారాలతో అందినకాడికి దండుకొంటున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భవన నిర్మాణాల అనుమతుల కోసం ఇంటి యజమానులు ఆన్ లైన్ దరఖాస్తు చేసుకొంటే అధికార్లు మాత్రం వివిధ కారణాలను షాకుగా చూపి కార్యాలయాల చుట్టు తిప్పుతూ చివరకు నిర్మాణ అనుమతులను తిరస్కరిస్తున్నారు అన్నది స్థానికుల ఆరోపణ. దీంతో ఇంటి నిర్మాణం చేపట్టాలనుకొనే భవన యజమానులు నానా యాతలు పడుతున్నారు. భవన యజమానులు ఇంటి నిర్మాణం కోసం పిల్లర్లను వేయగానే సెక్షన్ అధికారి తన కింద పనిచేసే చైన్ మెన్లతో భయభ్రాంతులకు గురిచేసి అందినకాడికి దండుకొంటున్నారన్న విమర్శలొస్తున్నాయి. ఇక అనుమతులు తీసుకొని భవనాలు నిర్మించుకొంటే



ఎవరికి ఎలాంటి చెల్లింపులు చెల్లించాల్సిన అవసరముండదు. అధికార్లకు అక్రమంగా అందాల్సింది అందదు. ఈ కారణం చేతనే సక్రమ నిర్మాణాలకు సైతం షాకులు చూపుతూ అనుమతులు మంజూరుచేయడంలేదన్న ఆరోపణలున్నాయి. చట్టప్రకారం అనుమతి తీసుకొని నిర్మాణం చేపట్టే పరిస్థితి కల్పించ కుండా చేస్తే సహజంగా ఎవరైనా సరే దళారులను ఆశ్రయిస్తారు. మిగతా 2లో

## తమ రక్తం ధార పోసి ప్రజలు కొనుక్కున్న స్థలాలకు భూ ఆక్రమణ దారులు అంటూ జి.ఓ ఇస్తారా

### 118 జి.ఓ తో సుధీర్‌రెడ్డి ప్రజలను మోసం చేశారు
### 118 జి.వో బాధితులతో మదు యాష్కి గౌడ్ సమావేశం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః జి.ఓ 118 పేరుతో ఇంకా ప్రజలను సుధీర్‌రెడ్డి మోసం చేస్తున్నారని ఆయన ఒక ఛీటర్ అని టి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కి గౌడ్ ధ్వజమెత్తారు. జి.ఓ 118 పై ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మధు యాష్కి పై తప్పుడు ఆరోపణలు చేశారంటు జి.ఓ 118 బాధిత కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో కలిసి బుధవారం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి సాగర్ కాంప్లెక్స్ కాలనీ లోని యూత్ కాంగ్రెస్ నాయకులు గణేష్‌రెడ్డి నివాసంలో మధు యాష్కి గౌడ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ జి.ఓ 118 వల్ల మమ్మల్ని ఆక్రమణదారులుగా ముద్ర వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కట్టుకున్న భవనాలకు మూడు రెట్లు గా టాక్స్‌లు విధిస్తున్నారని వాపోయారు. అనంతరం మధు యాష్కి గౌడ్ మాట్లాడుతూ సుధీర్‌రెడ్డి గత ప్రభుత్వం తీసుకువచ్చిన జి.వో 118 ఓ లొట్టపీస్ జివో అన్నారు. ప్రజలు తమ రక్తం ధార పోసి కష్టపడి సంపాదించుకున్న ప్లాట్లు, నిర్మించుకున్న ఇండ్లను ఆక్రమణదారులుగా పేర్కొంటూ ఇఓ 118 తీసుకురావడం దుర్మార్గమన్నారు. ఈ జి.ఓ వల్ల తమ ఇబ్బందులు తొలగిపోలేదని, తప్పుల తడకగా తీసుకువచ్చిన జివో మాకు వద్దు అంటు ప్రజలు కోరుతంటే ఇంకా అదే జీవో ద్వారా కన్వీనియన్స్ డీడ్‌లు ఇప్పిస్థానంటూ ఎమ్మెల్యే మోసపు మాటలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. 2004 నుంచి హుడా చైర్మన్‌గా, మిగతా 2లో

## కేసీఆర్ నాయకత్వంలోనే కల్యాణ లక్ష్మి పథకం

**-మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**



అమీర్ పేట,మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే కల్యాణ లక్ష్మి పథకం అమలులోకి వచ్చిందని మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.నియోజకవర్గానికి చెందిన 34 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి,7 మందికి షాదీ ముబారక్ చెక్కులను ఆయన గురువారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మానసపుత్రిక కల్యాణ లక్ష్మి పథకం అన్నారు.పేదింటి ఆడబిడ్డల పెండ్లికి ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందించాలనే ఆయన ఆలోచనే ఎంతో మంది పేద, మధ్య తరగతి ఇండ్లల్లో ఆనందాలు నింపిందన్నారు.అటువంటి సంక్షేమ పాలనను మరెవరూ అందించాలేరని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అమీర్ పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు హన్మంత రావు, నాయకులు నామన సంతోష్, కూతురు నర్సింహ, బలరాం, సత్యనారాయణ తదితరులున్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి ధ్యేయం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ తెలిపారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, శంషిగుడా, హెచ్ఎంటి శాతవాహన నగర్ కాలనీలలో రూ. 3 కోట్ల 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం, క్రిస్టియన్ స్మశాన వాటిక, పార్క్ అభివృద్ధి నిర్మాణము పనులకు కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు తో కలిసి ముఖ్యఅతిథిగా పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. మౌళిక వసతుల మిగతా 2లో

సూర్య
www.suryaa.com

శుక్రవారం
20 జూన్ 2025

# రైట్ రూట్ జాన్ తానై

**మొదటి పేజి తరువాయి :** ఈ తరహాలోనే స్థానికంగా ఉండే కొందరు లీడర్ల ద్వారా భవన నిర్మాణాలకు అనుమతులు ఇస్తూ టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి తన చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు విమర్శలొస్తున్నాయి. దీంతో ఫలక్ నూమా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ రకమైన దందా ఇలావుంటే మరోరకమైన దందాకు టౌన్ ప్లానింగ్ అధికారులు తెరలేపినట్లు సమాచారం. ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు జరిగితే వాటిని అడ్డుకోవాలి. చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి. కానీ ఫలక్ నూమా సర్కిల్ పరిధిలో మాత్రం అందుకు భిన్నంగా పరిస్థితి నెలకొన్నట్లు తెలుస్తోంది. ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు సాగితే ఆ ప్రదేశానికి వెళ్లి స్లాబ్ ల వారీగా టౌన్ ప్లానింగ్ అధికార్లు లక్షల్లో వసూలు చేస్తున్నట్లు బహిరంగ విమర్శలున్నాయి. సర్కిల్ పరిధిలోని దేవి బాగ్ లోని అక్రమ షెడ్లుతోపాటు దేవాలయానికి అనుకొని ఉన్న వివాదాస్పద భూముల్లో సైతం ఆరు నుంచి ఏడు అంతస్తుల వరకు అక్రమంగా నిర్మిస్తున్నవారని ప్రోత్సహిస్తూ అధికార్లు లక్షల్లో దండుకొంటున్నారన్న ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. చందులాల్ బరాదరి, టూఆర్టీ, ఎస్ఆర్టీ కాలనీలతోపాటు ఇండస్ట్రీయల్ ఏరియాలో విపరీతమైన అక్రమ నిర్మాణాలు చేపడుతున్న బిల్డర్లతో అధికార్లు కుమ్మక్కై ఊహకందని విధంగా చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇదే క్రమంలో ఓ గుట్టను సైతం తొలగించి అక్కడ ఏడెనిమిది అంతస్థులు నిర్మిస్తున్నా అధికార్లు మాత్రం చేతివాటినికి అలవాటు పడి వాటిపై కనీసం కన్నెత్తిచూడటంలేదని విమర్శలున్నాయి. సామాన్యుడు నిర్మాణాలు చేపడితే ఎల్ఆర్ఎస్ లక్షల్లో పడుతుందని వాళ్ల ఫైళ్లను తిరస్కరిస్తూ బిల్డర్ల మాత్రం ఎల్ఆర్ఎస్ చేయించుకోకుండానే ఆయా ప్రాంతాలలో అక్రమంగా నిర్మణాలు చేపడుతున్నా అధికార్లు పట్టించుకోవడంలేదన్న విమర్శలున్నాయి. దీనికి కారణం అవినీతికి వారు అలవాటుపడటమేనన్న వాదన వినిపిస్తోంది. ఆ సెక్షన్ అధికారి...చైన్ మెన్ ల రూటే సపరేటు ఫలక్ నామా సర్కిల్ లో సెక్షన్ అఫీసర్ గా ఉన్న ఆయన గతంలో ట్యాక్స్ సెక్షన్ లో పనిచేస్తూ బదిలీపై వచ్చారు. ఈ అధికారి నిబంధనల ప్రకారం అనుమతులు ఇవ్వకుండా అక్రమ నిర్మాణలకు ప్రోత్సహిస్తూ ప్రభుత్వ ఆధాయానికి గండికొడుతున్నారు అన్న విమర్శలొస్తున్నాయి. చార్మినార్ జోన్ పరిధిలోని ఫలక్ నామా సర్కిల్ లో ఎక్కువగా అక్రమ నిర్మాణాలు ఈ అధికారి హయాంలోనే జరిగినట్లు వినికిడి. ఇతను ట్యాక్స్ సెక్షన్ లో పనిచేసిన అనుభవంతో అక్రమ నిర్మాణదారులను ప్రోత్సహిస్తూ ఫ్లోర్ కు ఇంత ఇవ్వాలని బిల్డర్లను ఈ అధికారి డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. దీంతో లంచం ఎరవేస్తున్న బిల్డర్లు రెచ్చిపోయి ఆరు నుంచి ఏడు అంతస్థులు అక్రమంగా నిర్మిస్తున్నారని సమాచారం. ఎక్కడెక్కడ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయో తెలుసుకొన్న సెక్షన్ అధికారి తన వద్దనున్న చైన్ మెన్ ను ఉసిగొల్పి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిని బెదిరింపులకు గురిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చైన్ మెన్ వేధింపులు భరించలేని బాధితులు గతంలో నాటి ఎమ్మెల్యేకు విషయం చేరవేయగా ఆ ప్రజా ప్రతినిధి ఆగ్రహం వ్యక్తంచేసి చైన్ మెన్ ను మలక్ పేట్ లోని స్పోర్ట్ సెక్షన్ కు బదిలీ చేశారు. కానీ ఆ తరువాత పైరవీలు చేసుకొన్న ఆ ఛైన్ మెన్ మరలా ఫలక్ నామా సర్కిల్ కు వచ్చినట్లు తెలుస్తోంది. వాస్తవానికి చైన్ మెన్ గా పనిచేస్తున్న ఆ వ్యక్తిది టౌన్ ప్లాన్ సెక్షన్ కాకపోయినా గతంలో ఫోర్త్ క్లాస్ ఉద్యోగిగా పనిచేసిన ఇతనిని టౌన్ ప్లాన్ సెక్షన్ కు తీసుకొచ్చి తమ అవినీతి చేతివాటం కోసం అధికార్లు వాడుకొంటున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ చైన్ మెన్ ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లుగా టౌన్ ప్లానింగ్ వ్యవహారం కొనసాగుతోందన్న విమర్శవుంది. ఇక్కడ పనిచేస్తున్న సెక్షన్ అధికారి, చైన్ మెన్ లు డిప్యూటేషన్ పై వచ్చి టౌన్ ప్లానింగ్ పాగావేసి పాతకుపోయారన్న ఆరోపణలున్నాయి. దీంతో వీరి చేతివాటానికి అడ్డుఅదుపులేకుండా పోతోందన్న విమర్శ ఉంది. వీరి తీరుపై టౌన్ ప్లానింగ్ ఏసీపీ మదలించారని, అయినా వీరి తీరులో మార్పు రాలేదని విమర్శలున్నాయి. దీనిపై జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, జీహెచ్ఎంసీ చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న ఈ ఘటనలపై పూర్తిస్థాయి విచారణ చేసి వీరిపై చర్యలు తసుకోవాలని ఫలక్ నూమా సర్కిల్ ప్రజలు కోరుతున్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి ధ్యేయం

**మొదటి పేజి తరువాయి :** కల్పనకు పెద్ద పీట వేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని తెలియచేసారు. సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని అధికార్నులకు సూచించారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా నని గాంధీ పునరుద్ఘాటిం చారు. ప్రతి కాలనీ లో పార్క్ లను అభివృద్ధి చేసి ప్రజలకు స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని అన్నారు. ప్రజలు ఉదయం, సాయంత్రం పూట వాకింగ్ చేసుకోవడానికి, ఓపెన్ జిమ్ చేసుకోవడానికి, పిల్లలు వృద్ధులు కాలక్షేపానికి పార్కులు ఎంతగానో దోహదపడుతాయి అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వికసిత భారత్ మోదీ లక్ష్యం : శ్రీనివాస్ ముదిరాజ్

### బీజేపీ సంకల్ప సభ విజయవంతం చేయాలని ఇంటింటి ప్రచారం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ప్రధాని నరేంద్రమోడీ 11 ఏళ్ల పాలన వికసిత భారత లక్ష్యంగా దూసుకు పోతుందని బిజెపి పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. ఈ నెల 22 వ తేదీన సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్ లో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వ ర్యంలో నిర్వహించబోయే 'బీజేపీ సంకల్ప సభ'ను విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన కరపత్రాలను గురువారం ఆయన గౌతంనగర్ డివిజన్ పరిధిలోని వాణి నగర్ లో ఇంటిఇంటికి వెళ్లి పంచిపెట్టా రు. ఈ సందర్భం గా శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడు తూ... దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ 11 సంవత్సరాల, ప్రజాసంక్షేమ పాలన విజయవంతం గా పూర్తి చేసుకుందన్నారు. మోడీ నాయక త్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథం లో ముందుకు వెళు తుందని కొనియాడారు. అదే విధంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఏడాది పాలనలో మల్కాజిగిరిలో చేపట్టిన, చేపట్ట బోతున్న వివిధ అభివృద్ధి పనులను ఆయన వివరించారు. ప్రధానంగా గౌతంనగర్, వాజ్ పేయ్ నగర్ లలో ఆర్ యుబీ పనులు, ఆర్ కె పురం వద్ద ఫ్లై ఓవర్ విస్తరణ తదితర పనులు ఎంపీ ఈటల రాజేందర్ ప్రత్యేక శ్రద్ధ, చొరవతో కేంద్ర ప్రభు త్వం నిధులతో చేపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకు లు ఘన, చందు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి విషయంలో వెనకడుగు వేయం –కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: అభివృద్ధి విషయంలో వెనకడుగువేయమని బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని రామాలయం టెంపుల్ నందు నూతనంగా నిర్మించిన సిసి రోడ్ పనులను వివిధ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ తోనే అభివృద్ధి పనులు సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం డివిజన్ పరిధిలో ఉన్న రేషన్ నెం.942 షాప్‌ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు బెజ్జంకి రాజేష్, కుమార్, సచిన్, ప్రసాద్, ఏ.ఈ.లావణ్య, సూపర్‌వైజర్ శ్రీనివాస్ తదితరులున్నారు.

## తమ రక్తం ధార పోసి ప్రజలు కొనుక్కున్న స్థలాలకు భూ ఆక్రమణ దారులు అంటూ జి.ఓ ఇస్తారా

**మొదటి పేజి తరువాయి :** 2009, 2018 నుంచి మళ్లీ ఎమ్మెల్యేగా సుధీర్‌రెడ్డి ఉండి కూడా ఎందుకు సమస్యను శాశ్వతంగా పరిష్కరించలేదు అని ప్రశ్నించారు. సుధీర్‌రెడ్డిది మోసపు చరిత్ర అని, అన్ని అవకాశాలు కల్పించిన తల్లి లాంటి కాంగ్రెస్‌ను గెలిపించిన ప్రజలను వెన్నుపోటు పొడిచి పార్టీ మారావు, రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కరించకపోగా మాపై ఆరోపణలు చేస్తున్నందుకు సిగ్గుపడాలని హితవుపలికారు. అప్పటికే జిఓ 168 ఉండగా జివో 118 పనికి రాదని తెలిసి కూడా అజ్ఞానంతో కన్వీనియన్స్ డీడ్‌లు ఇప్పించారని, రాజకీయాల్లో మోసం, బట్టేబాజ్ పనులు చేయడం సుదీర్‌రెడ్డికి అలవాటన్నారు. రిజిస్ట్రేషన్ బాధిత కాలనీల వాసుల సమస్యను ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువె ళ్లానని, ఈనెల 25 తరువాత ముఖ్యమంత్రితో సమావేశమై సమస్య శాశ్వత పరిష్కారం దిశగా పని చేస్తానని కాలనీల వాసులకు మధు యాష్కి హామీ ఇచ్చారు. రాజకీయాలు ముఖ్యం కాదని, ప్రజల సమస్యలు ముఖ్యమని ఒక న్యాయవాదిగా సమస్య శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వంతో మాట్లాడతానని యాష్కి పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కార్పొరేటర్లు ఆర్. వెంకటేశ్వర్‌రెడ్డి, దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, సుజాత నాయక్, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మకుటం సదాశివుడు, వనస్థలిపురం డివిజన్ అద్యక్షులు కుట్ల నర్సింహ్మయాదవ్, శ్రీపాల్‌రెడ్డి, వేణుగోపాల్‌యాదవ్, సురేందర్‌రెడ్డి, బుడ్డ సత్యనారాయణ, చెన్నగోని రవీందర్‌గౌడ్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు నేలపాటి రామారావు, పాశం అశోక్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు భీమిడి రామక్రిష్ణారెడ్డి, గణేష్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ నాయకులు వినయ్ పటేల్, సరస్వతి, స్వర్ణమాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



రహ్మత్‌నగర్.మేజర్ న్యూస్.. కాంగ్రెస్ పార్టీ నేత, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదినమును పురస్కరించుకొని ఆ పార్టీ నగర కార్యదర్శి , కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి బండపల్లి భవాని శంకర్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు రహ్మత్‌నగర్ చౌరస్తాలో పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి భవాని శంకర్ కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకొచ్చిన సంస్కరణల కారణంగా భారత దేశం ఎంతో అభివృద్ధి చెందిదన్న నిజాన్ని ఎవ్వరు కాదనలేరు. కులం మతం అను తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు అవినీతి రహిత పాలన అందిస్తుందని పేర్కొంటు తెలంగాణ రాష్ట్రంలో నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు పరుస్తున్న ప్రజా పాలననే దీనికి నిదర్శనం అని భవాని శంకర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్యార నాగరాజు, అరుణ్ గౌడ్, రవీందర్ రెడ్డి, యాదయ్య, సాబన్న, సుందర్, మలాకి, విజయ్, ఆనంద్ చారి, మార్టిన్, సాయి సూరజ్, శివ, మహిళా నేతలు సువర్ణమ్మ, ఫరిదా బేగం తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.సి.ఎస్.సి. ఆధ్వర్యంలో హెల్ప్ లైన్ నెంబర్‌ను ప్రారంభించిన నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జ్యువెల్లర్స్ వ్యాపారుల భద్రత సౌకర్యార్థం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ బుధవారం ప్రత్యేకంగా హెల్ప్ లైన్ నెంబర్‌ను లాంఛనంగా ప్రారంభించారు. హెచ్.సి.ఎస్.సి. ద్వారా ప్రారంభించిన 91 871266155 హెల్ప్ లైన్ నెంబర్‌కు ఫోన్‌చేస్తే అత్యవసర సమయంలో తగిన పరిరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అదనపు కమీషనర్ విక్రమ్ సింగ్ మాన్,జాయింట్ సెక్రెటరి ప్రశాంత్‌కుమార్,ఎస్.పి. పి. పుష్పా,డైరెక్టర్ అఖిలేష్ మహుర్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేయాలి



- రాష్ట్ర పర్యటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- ఘనంగా శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి 40వ వార్షికోత్సవ వేడుకలు
- రెండు రోజులపాటు అంతర్జాతీయ సాంస్కృతిక మహోత్సవాలు

రవీంద్ర భారతి , మేజర్ న్యూస్ 19 : తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేయాలని రాష్ట్ర పర్యటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలుగు తేజంతో విశ్వశాంతిని కాంక్షిస్తూ.. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేస్తూ .. శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి 40వ వార్షిక వసంతోత్సవాలను పురస్కరించుకొని 1111వ అంతర్జాతీయ సాంస్కృతిక మహోత్సవాలు రెండు రోజులపాటు హైదరాబాదులోని రవీంద్ర భారతి ప్రధాన వేదికపై తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వ కళావిరాట్ డా. శాంతి కృష్ణ ఆచార్య అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ తొలి శాసనసభాపతి సిరికొండ మధుసూదనాచారి, శాసనమండలి సభ్యుడు దాసోజు శ్రవణ్, జాతీయ బిసి కమిషన్ పూర్వ సభ్యులు తల్లోజు ఆచారి, వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ .. తెలంగాణ జానపద నృత్యానికి ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చిన శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి వరంగల్ జిల్లాలోని బతుకమ్మ తల్లి జన్మస్థలమైన చౌటపల్లి గ్రామంలో 1985 సం. మార్చి 3న తన స్వహస్తాలతో స్థాపించిన నాటి నుండి నేటి వరకు 40 సంవత్సరాలుగా మనదేశంలోని అనేక రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా అమెరికా, కెనడా, బ్రిటన్, ఆస్ట్రేలియా, సౌత్ ఆఫ్రికా, జర్మనీ, ఫ్రాన్స్, సింగపూర్ లాంటి 54 దేశాలలో మన భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలపై సాంస్కృతిక ప్రదర్శనలను నిర్వహించడంతో పాటు ప్రపంచంలోనే అత్యధిక అంతర్జాతీయ స్థాయి కళా మహోత్సవాలను 1,111 నిర్వహించి తెలుగు సంస్కృతినీ, భరత జాతి కీర్తిని విశ్వవ్యాప్తం గావింపడానికి కృషి చేస్తున్న శాంతి కృష్ణ సేవా సమితి ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు. సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ.. రెండు లక్షలకు పైగా కళాకారులకు కళ రంగంలో మెలకువలను నేర్పి వారిని వేదికలపై అవకాశం కల్పించి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. అనంతరం సమాజం పట్ల బాధ్యతతో విశిష్ట సేవలు అందిస్తున్న ఏసీపి డా. కె ఎం కిరణ్ కుమార్, ప్రముఖ పారిశ్రామికవేత్త డా. తుంపాల వెంకటేశ్వర రావులకు శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి ఫౌండేషన్ అవార్డుతోను వారితోపాటు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన 108 మంది నిష్ణాతులను గౌరవ పురస్కారాలతో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర అధ్యక్షుడు శాంతి కృష్ణ మాట్లాడుతూ.. ప్రపంచంలోని అనేక దేశాల చారిత్రక ప్రదేశాలలో కళా మహోత్సవాలను నిర్వహించి తెలంగాణ రాష్ట్ర పక్షాన భారతీయ కళావైభవానికి ప్రపంచ స్థాయి గుర్తింపులతో మరింత శోభను చేకూర్చడంతో పాటు సంస్థ స్థాపించిన నాటి నుండి నేటి వరకు రాష్ట్రంతో పాటు, దేశంలోని తెలుగు వారితోపాటు ప్రపంచవ్యాప్తంగా 1 లక్షకు పైగా వివిధ రంగాల్లో విశిష్ట సేవా దృక్పథులను గుర్తించి ఆయా రంగాలలో వారికి మరింత ప్రోత్సాహాన్ని అందించడం కోసం అంతర్జాతీయ వేదికలపై ఘనంగా సన్మాన సత్కారాలను గౌరవిస్తామని తెలిపారు. శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి సాధించడంతో లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, దార్ల బుక్ ఆఫ్ రికార్డ్స్ తో పాటు 11 రికార్డులు ఈ సందర్భంగా నమోదు అయినట్లు ఆయా సంస్థల ప్రతినిధులు తెలిపారు.

## వల్లాల గ్రౌండ్స్‌లో రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు

### విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసిన నవీన్ యాదవ్





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు జూబ్లీహిల్స్ లో జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ వి.నవీన్ యాదవ్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూసుఫ్ గూడ చెక్ పోస్ట్ వద్ద వల్లాల గ్రౌండ్స్ లో నిర్వహించిన రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం అంగన్వాడి సెంటర్ లో 30 మంది చిన్నారులకు జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ వి.నవీన్ యాదవ్ అక్షరాభ్యాసం చేయించారు. విద్యార్థులకు పలకలు, పుస్తకాలు పంపిణీ చేశారు.

## మొహర్రం' సందర్భంగా.. అసూర్ ఖానా ల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలి: అమీనుద్దీన్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : 'మొహర్రం' పండుగ పురస్కరించుకుని మౌలాలి డివిజన్ పరిధిలోని అనేక ప్రాంతాల్లో ఉన్న అసుర్ ఖానా వద్ద పారిశుద్ధ్య చర్యలతో పాటుగా, కనీస సౌకర్యాలు కల్పించాలని బిఆర్ఎ స్ పార్టీ గ్రేటర్ మాజీ కార్యదర్శి అమీనుద్దీన్ కోరారు. గురువారం ఆయన మౌలాలి నుంచి స్థానిక ముస్లింలతో కలిసి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని క్యాంప్ కార్యాలయానికి వెళ్ళి ఆయనను కలిసి విన తిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అమీ నుద్దీన్ మాట్లాడుతూ..మొహర్రం సమీపిస్తు న్నందునా మౌలాలిలో ముస్లింలు నివాసం ఉండే ప్రాంతాల్లో, ముఖ్యంగా మౌలాలి దర్గా పరిసర ప్రాంతలలో గల 15 అసుర్ ఖానాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పా టు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచాలని,
రోడ్ల ప్యాచ్ వర్క్ చేయాలని కోరారు.అలాగే త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా అసూ ర్ ఖానా వద్ద టెంపరరీగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్ ను ఏర్పాటు చేయించాలన్నారు. దీనికి వెంటనే ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్పందించి, సత్వర చర్యలు తీసుకోవాలని



కోరుతూ సంబంధిత అధికారులను ఆదేశం చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహ్మద్ ఉస్మాన్, గౌలీకర్ దినేష్, రాజశేఖర్ రెడ్డి, దినేష్, మారుతి ప్రసాద్, అసుర్ ఖానాల నిర్వాహకులు రజాభాయ్ , సాజిద్ హుస్సేన్, సాబేర్, సయ్యద్ హబీద్ హలీ, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మార్ట్ సమ్మిట్‌లో గీతామూర్తి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఢిల్లీ లోని బి ఆర్ అంబేద్కర్ ప్రాంగణం లో ఈ రోజు వాల్మార్ట్ సమ్మిట్ 2025 జరిగింది. కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శ్రీ మతి శోభ కరంద్లజే ఈ సమావేశాన్ని ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ మధ్య, చిన్న వ్యాపారాలు చేసుకొనే వాళ్లకు ఈ సమావేశం ఒక దారి చూపుతోందని ఆశాభావం వ్యక్త పరిచారు . దాదాపు ఒక లక్ష యూనిట్లను వచ్చే మూడు ఏళ్లలో స్థాపించి వాటికి పేరు తేవాలన్నదే లక్ష్యం అని వాల్ మార్ట్ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సమావేశం లో బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి శ్రీ మతి జయశ్రీ, బీజేపీ తెలంగాణ సంస్థా గత ఎన్నికల కో రిటర్నింగ్ అధికారిణి, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తి, తెలంగాణ నుండి హాజరు అయ్యారు. వివిధ రాష్ట్రాల నుండి ప్రతినిధులు కూడా ఈ శిఖరాగ్ర సమావేశం లో పాల్గొన్నారు.

## సంకల్ప సభను విజయవంతం చేయాలి : కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈ నెల 22 తేదీన జరిగే సంకల్ప సభను విజయవంతం చేయాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కోరారు. గురువారం ఆమె, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసి ఏడాది పాలన విజయ వంతంగా పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో కార్పొరేటర్ మాట్లాడుతూ...ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభు త్వం 11 సంవత్సరాల పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో ఏడాది పాలనలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజ కవర్గంలో చేసిన, కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఆమె వివరించారు. ఎంపీ ఈటల రాజేందర్ నేతృత్వం లో సికింద్రాబాద్ లోని ఇంపీరియల్ గార్డెన్ లో జరగబోయే ఈ సభ కు పెద్ద ఎత్తున రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్పొరేటర్లు, నాయకులు హాజ రవుతున్నారని చెప్పారు. ఈ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ పిలుపునిచ్చార

## రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించిన మురళీగౌడ్




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: రాహుల్ గాంధీ పుట్టిన రోజు పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు, జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ, యూసఫ్ గూడ మాజీ కార్పొరేటర్ మురళి గౌడ్ జూబ్లీహిల్స్ పలు ప్రాంతాల్లో మిఠాయిలు పంపిణీ చేశారు.అనంతరం బోరబండ ఆదర్శ ఫౌండేషన్ లో పేద విద్యార్థులచే కేక్ కట్ చేయించి పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కుందారంకు సన్మానం..

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి విశ్వ కళావైభవం ఇంటర్నేషనల్ కల్చరల్ వేడుకల్లో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేశ చారిని తాను 40 సంవత్సరాల నుంచి విశ్వబ్రాహ్మణ జాతికి బీసీ సమాజాన్ని సేవలందిస్తున్న సందర్భంగా ఈ సంస్థ కుందారం గణేశా చారిని ఘనంగా సన్మానించడం
అయినది ఈ సన్మాన కార్యక్రమానికి శాంతి కృష్ణ సంస్థ ఫౌండర్ పాల్గొన్నారు.ఈమేరకు కుందారం ఓ ప్రకారణలో తెలిపారు.



సూర్య
www.suryaa.com
శుక్రవారం
20 జూన్ 2025

# గాయత్రినగర్ బ్యాంక్ కాలనీలో సిసి రోడ్ల కొరకు వినతి

**● మధు యాష్కి గౌడ్‌కు వినతి పత్రం అందజేసిన కాలనీ వాసులు ● సానుకూలంగా స్పందించిన మధు యాష్కి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిన్ గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ లో సిసి రోడ్ల కొరకు మాజీ పార్లమెంట్ సభ్యులు, టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ ను బుధవారం కాలనీ వాసులు కలిసి వినతి పత్రం సమర్పించారు. నగర శివారు ప్రాంతమైన బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్న కూడా పౌరులకు కావాల్సిన మౌళిక సదుపాయలు అందడం లేదని, ముఖ్యంగా కాలనీలో సిసి రోడ్ల లేక వర్షాకాలం వేళ రోడ్లు బురదమయంగా మారి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని వివరించారు. రహదారులలో వర్షపు నీరు నిలిచి బురద, గుంతల సమస్య, నీటి నిల్వలతో దోమల విజృంభించి రోగాల బారిన పడాల్సి వస్తుందని వాపోయారు. కాలనీలో పాముల బెడద, ప్రమాదాలు, ఎత్తుపల్లాలతో ప్రక్క వారితో అవుతున్న గొడవలు, డిఆర్‌ఎఫ్ సిబ్బంది తో మాటార్ల ద్వారా నిల్వ నీరు ఎత్తి పోయించే ఇబ్బందులు, కాలనీ అడవిగా ఉన్నపుడు ఉండే మట్టి రోడ్లతోనే కాలం వెళ్లదీస్తున్న దీన పరిస్థితిని యాష్కి కి వివరించారు. సానుకూలంగా స్పందించిన మధు యాష్కి గౌడ్ రెండు రోజుల్లో సంబంధిత అధికారులను కాలనీకి పంపించి సర్వే చేయించి ఎస్టిమేట్ చేయిస్తానని కాలనీ వాసులకు భరోసా ఇచ్చారని కాలనీ వాసులు తెలిపారు. మధు యాష్కిని కలిసిన వారిలో గాయత్రినగర్ బ్యాంక్ కాలనీ గౌరవ అధ్యక్షులు భావన శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు బధ్రారెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్, శరత్, జయరామ్, కృష్ణ, వెంకట్‌రెడ్డి, సోమయ్య తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం 8 వ మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించిన హైదరాబాద్ జోన్ అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఈ నెల 24 వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుపతలపెట్టిన ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం 8వ మహాసభ పోస్టర్‌ను సంఘం హైదరాబాద్ జోన్ అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. బుధవారం జూబ్లీ బస్ స్టేషన్ వద్ద జరిగిన ఆర్టీసీ ఉద్యోగుల సమావేశంలో ఈ మేరకుపోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పవన్ ఉమార్ గౌడ్ మాట్లాడుతూ బీసీలు అందరూ ఐక్యంగా సంఘటితం అయినప్పుడే హక్కులను సాధించుకోవడం సులభతరం అవుతుంది అని కాబట్టి ఈ నెల 24న జరుపతలపెట్టిన మహాసభ కు తోటి ఉద్యోగులను తరలించడం లో నాయకులు ముందుండి బాధ్యత వహించినప్పుడే సభ విజయవంతం అవుతుందని ఆయన వివరించారు. ఈ సమావేశానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీర్ల ఐలయ్య, ఆర్టీసీ ఎండి కూడా హాజరు కానున్నారని, కాబట్టి ఆర్టీసీ లో బీసీ ల సత్తా ఏమిటో నిరూపించుకునే సమయం ఆసన్న మయిందని పవన్ కుమార్ తెలిపారు. నగరంలోని 24 బస్‌డిపోలతో పాటు



మిగతా రీజియన్ ల నుంచి కూడా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలని పవన్ కుమార్ గౌడ్ కోరారు. సమావేశానికి సంఘం ప్రధాన కార్యదర్శి నిరంజన్ అధ్యక్షత వహించగా సమావేశంలో తిరుపతయ్య, వెంకటేష్, కృష్ణ, రేణుక, మంగమ్మలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించిన .రంగారెడ్డి జిల్లా డి.ఆర్.ఓ. టి.ఎల్. సంగీత



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,ఆయూష్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొందించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ అవగాహన పోస్టర్‌ను గురువారం రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి టి.ఎల్.సంగీత ,రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వేంకటేశ్వర్‌రావులుకల్సి డి.ఆర్.ఓ. ఛాంబర్‌లో లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టి.ఎల్. సంగీత,డా. వేంకటేశ్వర్‌రావులు మాట్లాడుతూ ప్రతినిత్యం యోగా చేయడంవల్ల శారీరకంగా,మానసికంగా సంపూర్ణ ఆరోగ్యానికి యోగా భ్యాసం సులువైన సాధనమని,యోగావల్ల ప్రశాంతత,విశ్రాంతి లభించడమేగాక,మానసికంగా సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇస్తుందన్నారు. క్రమం తప్పకుండా యోగా చేయడంవల్ల వ్యాయామంతో గుండె జబ్బులు దూరంగా ఉంచేందుకు ఎంతో వీలుకలుగుతుంద,వెన్నెముక్క కండరాలు ఎంతో బలోపేతం కావడమేగాక,రక్త ప్రసరణ సక్రమంగా జరుగుతుందన్నారు. జూన్,21వ తేదిన రంగారెడ్డి జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో యోగా పై పూర్తి అవగాహన,ఆసనాలను ప్రదర్శింపబడతాయని, ఆరోజు ఉదయం గచ్చిబౌలి స్టేడియంలో భారీ ఏత్తున యోగా దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని,ఈ వేడుకల్లో అన్ని వయస్సులకు చెందిన వారు పాల్గొని,యోగా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని డి.ఆర్.ఓ.,డి.ఎం.అండ్ .హెచ్. ఓ.లు కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్.ఓలు,ప్రొగ్రామ్ అధికారులు,ఆయూష్ వైద్యులు,వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# 24 సాహితీకిరణం 16వ వార్షికోత్సవం

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃసాహిత్యపత్రిక ,సంస్థ సాహితీకిరణం (పొత్తూరి సుబ్బారావు వ్యవస్థాపకులు)16 వ వార్షికోత్సవం ఈనెల 24న త్యాగరాయగానసభలో నిర్వహించనున్నారు. డా.పింగళి జగన్నాథరావు స్మారక పురస్కారాన్ని వీవీసత్యప్రసాద్‌కు, సిరిగాద నర్సయ్య స్మారక పురస్కారాన్ని కవి ఎన్వీ రఘువీర్ ప్రతాప్‌కు,గట్టుపల్లి చెంచురామారావు స్మారక పురస్కారాన్ని కవి రఘుశ్రీకి ప్రదానం చేస్తున్నారు. అర్చన నృత్యనికేతన్ బాలల నృత్యప్రదర్శన ఈ వేడుకుల్లో ఉంటుంది.రిటైర్డ్ ఐఎఎస్ డా.కేవీ రమణాచారి, గుదిబండి వెంకటరెడ్డి(సాహితీకిరణం గౌరవ సంపాదకులు), కళావీఎస్‌జనార్ధన మూర్తి, నేటినిజం బైసాదేవదాసు, కవయిత్రి కేతవరపు రాజ్యశ్రీ,పొత్తూరిసుబ్బారావు,కవి,వ్యాఖ్యాన ప్రవీణ పెద్దూరి వెంకటదాసు-అతిథులుగా హాజరుకానున్నారు. ఈమేరకు గుదిబండి వెంకటరెడ్డి ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

# యు.పి.ఏస్సీ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలి- డి.ఆర్.ఓ. వెంకటాచారి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః యూనియన్ పబ్లిక్ సర్వీస్ మూడు పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలని డి.ఆర్.ఓ. వెంకటాచారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఇండియన్ ఏకానమిక్స్ సర్వీస్ ఏగ్జామినేషన్-2025,ఇండియన్ స్టాటిస్టికల్ ఏగ్జామినేషన్, కంబైన్డ్ జియో -సైంటిస్ట్ మెయిన్ ఏగ్జామినేషన్-2025 జూన్,20,21,22వ తేదిల్లో జరిగే పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో పరీక్ష నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ పరీక్ష నిర్వహణకోసం జిల్లాలో ఐదు కేంద్రాల్లో మొత్తం 1134 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారని,ఈ పరీక్షలు ఓ.ఎం.ఆర్. ఆధారిత పరీక్ష అని, టి.వి. వంశీధర్,అడిషనల్ కమీషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్, పరీక్షలను నిర్వహణను పర్యవేక్షించేందుకు రాష్ట్ర పరిశీలకుడిగా నియమించబడ్డారని ఆయన తెలిపారు. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి 30 నిమిషాలపాటు ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాలను పరిశుభ్రంగా, నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేవిధంగా, ట్రాఫిక్‌కు ఏలాంటి అంతరాయం కలుగకుండా వైద్య ఆరోగ్య శాఖ వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పరీక్షల



పరిశీలకులు ట.వి. వంశీధర్ మాట్లాడుతూ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించడంలో సంబంధిత అధికారులు కీలక పాత్రను పోషించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు డిప్యూటీ కమీషనర్ ఎన్. భాస్కర్,అడిషనల్ ట్రాఫిక్ డి.సి.పి. రాములు,వివిధ శాఖల సంబంధిత అధికారులు,లోకల్ ఇన్‌స్పెక్టింగ్ అధికారులు,రూట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యోగా మన వారసత్వ సంపద!-వనజ బలుసాని



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః వేదకాలం నుండి మనకు అభ్యాసంగా ఉంది యోగ అని ఆధ్యాత్మికవేత్త,కవయిత్రి వనజ బలుసాని (యూఎస్‌ఏ)పేర్కొన్నారు. శారీరక, మానసక,ఆధ్యాత్మిక ఆరోగ్యానికి ప్రాణాయామం,ధ్యానం,యోగ మన వారసత్వ సంపద అని ఆమె అన్నారు. ప్రాచన కాలంలో యోగ ఆధ్యాత్మిక సాధనంగానూ, మధ్యయుగకాలంలో యోగా హఠయోగంగానూ, ఆధునిక కాలంలో 19-20శ తాబ్దంలో యోగా ప్రాచుర్యం పొందిందని వనజ పేర్కొన్నారు.అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి 2015లో ప్రకటించడాన్ని మామె గుర్తుచేసారు .ప్రతిసంవత్సరం జూన్21ని యోగాదినోత్సవంగా జరుపుకోవడం గొప్ప విషయమని ప్రధాని మోడి కి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.భగవద్గీతోనూ భగవానుడు యోగా గురించి చెప్పాడని ఆమె వివరించారు.అందరూ ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతిరోజూ యోగా చేయాలని ఆమె సూచించారు.విశ్వశక్తితో ప్రాణశక్తి అనుసంధానం అయ్యేందుకు యోగా దోహదపడుతుందన్నారు.దీనితోఆరోగ్యం బాగుపడుతుందని తెలిపారు.శ్వాస మీద ధ్యాస పెట్టాలని, యోగాభ్యాసంతో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని వనజ బలుసాని సూచించారు.

## సిఐ మహేష్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన బారాస నాయకులు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేట డివిజన్ బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ పట్నాల విశ్వేశ్వర్‌రావు ఆద్వర్యంలో బిఆర్‌ఎస్ నాయకులు వనస్థలిపురం కొత్త సి.ఐ మహేష్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు. బిఆర్‌ఎస్ నాయకులు బాలాజీ గైక్వాడ్, కమలాకర్ వెంకటేష్, సునీల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## నార్త్ జోన్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నార్త్ జోన్ ట్రాఫిక్ డి.సి.పి.-1 బి.కె. రాహుల్ హెగ్డే ఆధ్వర్యంలోధవారం జూబ్లీహిల్స్, ఎస్.ఆర్.నగర్, మారెడ్‌పల్లి, బోయి న్‌పల్లి, తిరుమలగిరి, మహ ంకాళి, గోపాలపురం పోలీస్ స్టేషన్ల పరిధిలోని 324 ప్రైవేట్ స్కూల్ బస్సులను నడిపే డ్రైవర్లను ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పి.-1 వేణుగోపాల్‌రెడ్డి,వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏ.సి.పి. హరిప్రసాద్,నార్త్ జోన్ ఏ.సి.పి. శంకర్‌రాజుతోపాటు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు,ఎస్.ఐ.లు,పోలీసులు పాల్గొన్నారు.

## వేడుకలు ఘనంగా జరుపుతాం: జర్నలిస్టు నేత విజయమానందరావు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃమహం కాళేశ్వర ఆలయ కమిటీ (మీరాలంమండి)ఉపాధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్టు చలువాది విజయానందరావు నియమితులయ్యారు.తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఉపాధ్యక్షునిగా విజయానందరావు వ్యవహరిసున్నారు.ఆలయకమిటీ ఛైర్మెన్ గాజుల అంజయ్య ఆదేశాల మేరకు ఈసారి ఆషాడబోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు విజయానందరావు పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

- నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై కలెక్టర్ మను చౌదరికి వినతిపత్రం అందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు -సానుకూలంగా స్పందించిన కలెక్టర్ మను చౌదరి





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు, ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ సంబంధిత సమస్యల పరిష్కారానికి సత్వరం చర్యలు తీసుకోవాలి అని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా నూతన కలెక్టర్ మనూ చౌదరిని కలిశారు. నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, పలువురు స్థానికులతో కలిసి నూతన కలెక్టర్ మను చౌదరికి అభినందనలు తెలిపారు. అనంతరం డివిజన్ల వారీగా ఆయా కార్పొరేటర్లు స్థానికంగా ఉన్న సమస్యలను వినతి పత్రాల ద్వారా కలెక్టరుకు వివరించారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, పాఠశాలల నూతన భవనాల నిర్మాణం, ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రుల సమస్యలు, ఆరోగ్య ఉప కేంద్రాలలో వసతుల కల్పన, ప్రభుత్వ భూముల్లో నిర్మించుకున్న ఇళ్ల క్రమబద్ధీకరణ, జీ వో 58,59 ద్వారా దరఖాస్తు చేసినవారికి క్రమబద్ధీకరణ తదితర అంశాలపై సత్వరం స్పందించాలని కోరారు. కేపీహెచ్బి కాలనీ లోని హౌసింగ్ బోర్డు స్థలాన్ని పాఠశాల నిర్మాణం కోసం, వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం అప్పగించేందుకు సంసిద్ధత వ్యక్తం చేసినా జిల్లా స్థాయిలోని సంబంధిత అధికారులు స్పందించడం లేదని వెంటనే కలెక్టర్ స్పందించి స్థలాలను స్వాధీనం చేసుకోవాలని కోరారు. అల్లాపూర్ సర్వే నంబర్ 18 లో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న స్థలంలో తెలుగు మీడియం, ఉర్దూ మీడియం పాఠశాలలు నిర్మించాలని కోరారు. హైదర్ నగర్ గ్రామ పరిధిలోని సర్వేనంబర్ 145,163 లలో వెలసిన సర్దార్ పటేల్ నగర్ మొదలుకొని ఎన్ ఆర్ ఎస్ ఏ కాలనీ వరకు నెలకొన్న ఇళ్ల నిర్మాణ అనుమతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ కోరారు. 50 ఏళ్లకు పైగా ఇక్కడి కాలనీలలో ఇళ్లు నిర్మించుకున్న వారికి నూతన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం లేదని, అప్పటికే అన్ని అనుమతులతో నిర్మించిన వాటికి ఓసి జారీచేయడం లేదని స్థానిక కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇక్కడి సమస్యను ప్రత్యేక ప్రాధాన్యత దృష్టితో పరిష్కరించాలని మాధవరం కృష్ణారావు కలెక్టరును కోరారు. సంబంధిత మున్సిపల్ జోనల్ కమిషనర్ తో మాట్లాడి కాలనీ వాసుల సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోనీ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్లు వివరణాత్మకంగా నివేదించడం పట్ల కలెక్టర్ సంతోషం వ్యక్తం చేసి అన్ని సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, సబిహ గౌసుద్దీన్, శిరీష బాబు రావు, మందాడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ బాబురావు, తూము శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డిని కలిసిన నాయకులు



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని మౌలాలికి చెందిన పలు వురు బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఎమ్మెల్యే ను ఆయన క్యాంపు కార్యాలయం లో కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు పూలబోకే, శాలువాలతో ఎమ్మె ల్యేను ఘనంగా సన్మానించారు. ఆయనకు మోమెంటో అందజేసి హార్దిక జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆ ర్ఎస్ సీనియర్ నాయకులు ఉష్మశ్రీ,గోలీకర్ శైలేంధర్, గోలీకర్ దినేష్, నవాబ్, మారుతీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఫతేనగర్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ డివిజన్ అధ్యక్షుడు కె. రమేష్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రోటోకాల్ కమిటీ కార్యదర్శి సూరజ్ తివారి హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సూరజ్ తివారి మాట్లాడుతూ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అనునిత్యం శ్రమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ కె. రాజు ముదిరాజ్, నర్సింగ్ రావు, క్రాంతి, కృష్ణ, వరాల స్వామి, రాజు, రవి, మధు, జహంగీర్, రావుఫ్, రాజు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా...ఒకే రోజు ఇద్దరు మహిళలకు బేరియాట్రిక్ శస్త్రచికిత్స

### ఈసీఐఎల్ లైఫ్ లైన్ తులసి హాస్పిటల్స్ సాధించిన ఘనత





కాప్రా, మేజర్ న్యూస్: ఈసీఐఎల్ చౌరస్తాలోని లైఫ్ లైన్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఒకే రోజు ఇద్దరు విదేశీ మహిళలకు బేరియాట్రిక్ శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించింది. 36, 29 సంవత్సరాల వయస్సు గల ఈ మహిళలు వరుసగా 106.6 కిలోలు, 91.8 కిలోల బరువు కలిగి ఉన్నారు. అనారోగ్యకరమైన ఊబకాయం కారణంగా తీవ్రమైన ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొంటున్నారు. హాస్పిటల్ చైర్మన్ %డ% చీఫ్ సర్జన్ డాక్టర్ జెఎస్ రాజ్ కుమార్, సీనియర్ బారియాట్రిక్ సర్జన్ %డ% జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అనిరుధ్ రాజ్ కుమార్ సారథ్యంలో ఈ శస్త్రచికిత్సలు మంగళవారం జరిగాయి. ఎటువంటి సమస్యలు లేకుండా పూర్తయ్యాయి.ఒక సంచలనాత్మక విజయం సాధించింది. ఆపరేషన్ తరువాత వారు సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారు. అరుదైన ఈ మైలురాయి సాధించడం గురించి డాక్టర్ జె.ఎస్. రాజ్ కుమార్ మాట్లాడుతూ...ఊబకాయానికి ఆలస్యం చేయకుండా వెంటనే చికిత్స చేయాలి. ఇది ఆకస్మిక గుండెపోటు, అనియంత్రిత రక్తపోటు, మూత్ర పిండాల వ్యాధులు, ఇతర ప్రాణాంతక పరిస్థితుల కు దారితీసే ఒక టిక్కింగ్ టైమ్ బాంబ్ వంటిదన్నారు. సంప్రదాయ పద్ధతుల ద్వారా బరువు తగ్గడానికి కష్టపడుతున్న అధిక బీఎంఐ ఉన్న రోగులకు బేరియాట్రిక్, మెటబాలిక్ శస్త్రచికిత్స శాస్త్రీయంగా నిరూపితమైన పరిష్కారం" అన్నారు. శస్త్ర చికిత్స తర్వాత, ఇద్దరు సోదరీమణులు ఆరోగ్యంగా ఉన్నారని, అధిక రక్తపోటు, స్లీప్ అప్నియా, కొవ్వు కాలేయం, కీళ్ల నొప్పులు తగ్గాయని చెప్పారు.డాక్టర్ అనిరుధ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ.., "ఇది కేవలం శస్త్రచికిత్స విజయం మాత్రమే కాదు, ఇద్దరు మహిళల ఆరోగ్యకరమైన, సంపూర్ణమైన జీవితానికి నాంది. రాబోయే నెలల్లో, వారు స్థిరంగా బరువు తగ్గడం, ఆరోగ్యం, శక్తి స్థాయిలలో గణనీయమైన మెరుగుదలను ఆశించవచ్చు అన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు

### నాంపల్లి క్రిమినల్ కోర్టులో కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో సంబరాలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్:కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యుడు, యువనేత రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు నాంపల్లి క్రిమినల్ కోర్టు ప్రాంగణంలో ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ వేడుకలను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (%పూజ%) లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు.వేడుకల్లో ముఖ్య అతిథిగా టి.పి.సి.సి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. న్యాయవాదుల సమక్షంలో రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ,"రాహుల్ గాంధీ నాయకత్వం దేశానికి అవసరమైన మార్గదర్శక శక్తి. ఆయన విలువలతో కూడిన రాజకీయ జీవితం యువతకు ఆదర్శంగా నిలుస్తోంది. ఆయన మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి బలోపేతం కావాలని ఆశిస్తున్నాం. ఇందుకోసం ప్రతి కార్యకర్త, న్యాయవాది ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ వైస్ ఛైర్మన్లు తిరుపతి వర్మ,, పట్లోల అశోక్ రెడ్డి , కిషన్ రాజ్ చౌహాన్, పట్లోల అశోక్ రెడ్డి, వేణు గోపాల్ గౌడ్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకట రమణ గౌడ్, న్యాయవాదులు రాజ్ కుమార్, దగ్గ రఘు, హనీఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మిఠాయిల పంపిణీతో పాటు, రాహుల్ గాంధీ సేవా కార్యక్రమాలను గుర్తుచేసుకుంటూ కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జాతీయ యోగా రత్న అవార్డుకు ఎంపికైన సంఘానబోయిన రామకృష్ణ శాస్త్రి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రముఖ యోగ గురువు సంఘానబోయిన రామకృష్ణశాస్త్రికి ఈ సంవత్సరం జాతీయ యోగారత్న పురస్కార్ 2025 కు ఎంపిక చేసినట్లు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ నేడు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్రం నుంచి ఒక్కరికి ఇచ్చే ఈ అవార్డుకు తనను ఎంపిక చేశామని తెలిపారు.రామకృష్ణ శాస్త్రి 8 సంవత్సరాల వయస్సు నుండి ఢిల్లీలో యోగా ఆసనాలు ప్రారంభించి ఐఏఎస్,ఐపీఎస్,ఎంపీ, ఎమ్మెల్యే, మినిస్టర్లకు, న్యాయవాదులకు, చలనచిత్ర కళాకారులకు, నటులకు న్యాయమూర్తులకు, కళాశాల, పాఠశాలలో గత 30 సంవత్సరాలుగా నిర్విరామంగా యోగబ్యాసం చేయిస్తూ ఉన్నారని తెలిపారు. అందరికీ యోగా ద్వారా కలిగే ప్రయోజనాలు మానసిక ప్రశాంతత,నిరసం, శ్రద్ధ,ఏకాగ్రత, ఒత్తిడి నుంచి విముక్తి కోలుకునే విధంగా యోగా శిక్షణ తరగతులు నిర్వహించి ఎన్నో అవార్డులు పొందారన్నారు. జాతీయ స్థాయి ఢిల్లీలో యోగా నేషనల్ ఛాంపియన్షిప్ మొదటి బహుమతిని అప్పటి ఢిల్లీ ముఖ్యమంత్రి సాహెబ్ సింగ్ వర్మ ద్వారా అవార్డు అందుకున్నారు. ఎం ఎ సంస్కృతంలో వేద విద్య యోగ లో స్వామి దయానంద్ సరస్వతి యూనివర్సిటీ రోటక్ నుంచి ఎంఏ పూర్తి చేసి జాతీయ అవార్డులు మూడు, రాష్ట్ర వార్డు నాలుగు అందుకున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రుల ద్వారా ఎన్నో అవార్డులు అందుకొని అందరి మన్నలు పొందారని పేర్కొన్నారు.



# బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కాలనీలలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

## పాల్గొన్న కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, డిసి తిప్పర్తి యాదయ్య



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్, సచివాలయనగర్ కాలనీలలో జిహెచ్‌ఎమ్‌సి శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ తిప్పర్తి యాదయ్య లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపద్యంలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కాలనీలలో పేరుకుపోయిన మట్టి కుప్పలు, చెత్త కుప్పలను తొలగించడం జరుగుతుందన్నారు. కాలనీల వాసులు పరిసరాల పరిశుభ్రత పాటించాలని చెత్తను చెత్త రిక్షాకే వేయాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎమ్‌సి శానిటేషన్ డిఇ నీలిమ, వైదేహినగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, సచివాలయనగర్ కాలనీ అధ్యక్షులు పి. సాంబశివరావు, హౌజింగ్ సొసైటీ ఉపాధ్యక్షుడు బాబూరావు, నరల్ సెక్రటరీ బాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు గోపాల్‌రెడ్డి, ట్రెజరర్ తడకమళ్ల రవికుమార్, స్పోర్ట్స్ సెక్రటరీ శ్రీధర్‌కుమార్, వైదేహినగర్ కాలనీ ఉపాధ్యక్షులు కిషన్ రావు, అచ్చయ్య, ఆదినారాయణ, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లేశం, బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, శంకరయ్య, కామేష్, పవన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శంకర్, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం: బీజేపీ అధ్యక్షులు కర్లపుడి జోగారావు





జవహర్ నగర్, మేజర్‌న్యూస్‌ః యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ ఈస్ట్ అధ్యక్షులు కర్లపుడి జోగారావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా 11 సంవత్సరాల బీజేపీ ప్రభుత్వం సుపరిపాలనలో భాగంగా గురువారం అంబేద్కర్‌నగర్‌లో యోగా డే నిర్వహించారు. హట యోగా ఆశ్రమం నిర్వహకులు శంకరాచారి యువకులకు యోగాసనాలను నేర్పించారు. శీర్షాసనం, పద్మాసనం, గోముఖాసనం తదితర ఆసనాలపై యూత్‌కు అవగహన కల్పించారు. యోగా నిత్యసాధన వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈసందర్భంగా ఈస్ట్ అధ్యక్షులు కర్లపుడి జోగారావు , యోగా గురుజీ శంకరాచారి మాట్లాడుతూ...ఆరోగ్యంగా ఉండడం కోసం యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నిత్యం యోగా చేస్తే విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో యోగా కన్వీనర్ అనీల్‌గుప్తా, కోకన్వీనర్ కనకరాజు, దమ్మాయిగుడ అధ్యక్షులు నరేష్ పటేల్, మహిపాల్‌రెడ్డి, వెంకన్న, శ్రీధర్, ధర్మేందర్, రమేష్ , యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిఎన్‌రెడ్డినగర్ ప్రాంత కాలనీలకు అధిక పన్నుల విధింపు సమస్యను తొలగించండి

## జిహెచ్‌ఎమ్‌సి కమీషనర్ ఆర్.వి. కర్ణన్‌ను కలిసి విన్నవించిన మధు యాష్కి గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని జిఓ 118 బాధిత కాలనీల ఇండ్లకు మూడింతల ఇంటి పన్ను విధింపును తొలగించి ప్రజలకు ఆర్ధిక భారాన్ని తీర్చాలని జిహెచ్‌ఎమ్‌సి కమీషనర్ ఆర్.వి. కర్ణన్ ను టి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్, మాజీ ఎంపి మధు యాష్కి గౌడ్ కోరారు. 118 జిఓ బాధిత కాలనీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇళ్లకు టాక్స్ విధించడంతో పాటు వెకెట్ ల్యాండ్ ట్యాక్స్ ను కూడా విధిస్తున్నారని కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేయగా స్పందించిన యాష్కి గౌడ్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరే షన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కార్పోరేటర్‌లు దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, ఆర్. వెంకటేశ్వర్‌రెడ్డి, సుజాత నాయక్ లతో కలిసి కమీషనర్ కర్ణన్ కలిశారు. అధిక టాక్స్‌లతో పాటు వెకెట్ ల్యాండ్స్‌కు కూడా పన్నులు విధిస్తున్నారని ఈ విధంగా మూడింతల పన్నులు విధిస్తుండడంతో కాలనీల వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కమీషనర్‌ను కోరారు. స్పందించిన కమీషనర్ తక్షణమే సంబందిత అధికారును పిలిపించి సమస్య పరిష్కరించేలా చూడాలన్నారు వారం రోజుల్లో ట్యాక్స్ ల మినహాయింపుపై తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని పేర్కొన్నారు.

## టి.ఎన్.జి.ఓ.యూనియన్ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా బల్కంపేట ఏల్లమ్మ దేవాలయంలో బోనాల సంబరాలు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః టి.ఎన్.జి.ఓ.యూనియన్ హైదరాబాద్ జిల్లా తరపున బుధవారం బల్కంపేట్ శ్రీఏల్లమ్మ దేవాలయంలో ఐదవ వార్షికోత్సవ బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ బోనాల ఉత్సవాలు టి.ఎన్.జి.ఓ. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూనియన్ కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,టి.జి.వో. రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాస్‌రావు, టి.ఎన్.జి.ఓ.కు చెందిన వివిధ యూనిట్ అధ్యక్ష,కార్యదర్శులు,సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ప్రారంభంలో అమ్మవారికి ఉద్యోగ సంఘాల నేతలు,యూనిట్ నేతలందరు కల్సి అమ్మవారికి ప్రత్యేకంగా బోనాలను సమర్పించి,పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వేంకటేశ్వర్లు,సత్యనారాయణగౌడ్,యూనియన్ జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్,కార్యదర్శి కురాడి శ్రీనివాస్,అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్,టి. రాజు,కోశాధికారి జె.బాల్‌రాజ్,కొండల్‌రెడ్డి,పర్వతాలు,శైలజ,ఎం.వి.రవి,నరేష్,సుజాత,వైదిక్,ముఖీమ్,శ్రీధర్, శంకర్,రాజ్‌కుమార్,అయోధ్య, నరేందర్,యోగేష్,సుదర్శన్,అరుణ, శివ ఆశోక రాణితోపాటు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



జవహర్ నగర్, మేజర్‌న్యూష్‌ః కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షులు, ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి. గురువారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌యాదవ్ ఆధ్వర్యంలో బాలాజీనగర్‌లోని మహనీయుల విగ్రహాల వద్ద జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరికిఒకరు తినిపించుకున్నారు. పేదలకు పండ్లు, మిఠాయిలు పంపిణి చేశారు. రాహుల్ గాంధీకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. రాబొయే రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ గొడుగు వేణుముదిరాజ్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్‌గౌడ్, మహిళా రాష్ట్ర నాయకులు అనంతలక్ష్మి, మహిళా అధ్యక్షురాలు చింత విజయ, విజయరాయ్, యూత్ అధ్యక్షులు మాట్ల వినయ్ కుమార్, సేవాదల్ అధ్యక్షులు శంకర్, నాయకులు గజ్వేల్ శంకర్, బూడిద వెంకటేష్, దయాకర్‌చారి, ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, రాజుగౌడ్, నర్సింగారావుముదిరాజ్, రాజుయాదవ్, అజయ్, సాయికృష్ణ, భాస్కర్, సోమేష్‌చారి, సరిత అరుణ తదితరులు పాల్గోన్నారు.

## గద్గురు రాంభద్రచార్య మహరాజ్‌ను కల్సిన చారిటెబుల్ ట్రస్ట్ చైర్మన్ కమలేష్ మహరాజ్





సిటీబ్యూరో,మేజర్ న్యూస్‌ః బెంగుళూర్‌లో నిర్వహించిన రామకథ కార్యక్రమంకు విచ్చేసిన జగద్గురు రాంభద్రచార్య మహరాజ్,ఉత్తరాధికారి అజయ్ స్వామి, సీతారామ్ స్వామి, కమలాకర్ స్వామి, సంగంనందన్ స్వామిలను నగరానికి చెందిన శ్రీరామ్ అయోధ్య చారిటెబుల్ ట్రస్ట్ చైర్మన్ కమలేష్ మహరాజ్,సిటీ సివిల్ కోర్టు జడ్జి అరుంధతి, రామ్ కథ నిర్వాహకులు మహేంద్ర నారాయణ చౌదరీ,జ్యోతిచార్యు జంబునాథ్,దుద్ర,రితీక్,యోగేష్‌లుకల్సి శ్రీరామ్ కథ కార్యక్రమంకు తమవంతు పూర్తి సహకారం ఉంటుందని,దేశ వ్యాప్తంగా శ్రీరామ మందిర నిర్మాణానికి తమవంతు కృషి చేస్తామని,జగద్గురు రామభద్రచార్య మహరాజ్ ఇతర మహరాజ్‌లకు తెలియజేశారు.

## తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ కార్యదర్శిగా కాంతి వెస్లీ పదవీ బాధ్యతల స్వీకరణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః నాంపల్లి గృహకల్పలోని తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ నూతన కార్యదర్శిగా కాంతి వెస్లీ (ఐఏఎస్-2016) మంగళవారం ఉదయం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ పదవి బాధ్యతలను ఇంతకుముందు ఫుల్ అడిషనల్ ఛార్జీగా బాధ్యతలు స్వీకరించిన కె.నిఖిలనుంచి నూతన కార్యదర్శి కాంతి వెస్లీ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమీషన్ కార్యాలంలోగల వివిధ విభాగాల అధికార,సిబ్బంది ప్రత్యేకంగా కార్యదర్శి కాంతి వెస్లీని మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలిపారు.

# రాహుల్ గాంధీ జన్మదిన సంబరాలు...




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భావి భారత ప్రధాని, యువనేత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను హిమాయత్ నగర్ డివిజన్లో కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ ఘనంగా నిర్వహించారు. గురువారం ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామన్ గౌడ్ మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వ్యక్తులు రాహుల్ గాంధీ కుటుంబం అన్నారు. గరీబీ హటావో నినాదంతో పేదలను కడుపులో పెట్టి చూసుకున్న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పాలనను నేటికీ మర్చిపోలే మని కొనియాడరు. అదే బాటలో అమ్మ సోనియా గాంధీ తెలంగాణ బిడ్డల త్యాగాలకు చెలించి తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నాన్ని రాష్ట్ర ఏర్పాటుతో సహకారం చేసిన మహోన్నత మాతృమూర్తిగా కీర్తించారు. ఇటువంటి త్యాగాల కుటుంబంలో పుట్టిన రాహుల్ గాంధీ మన దేశ ప్రధానిగా నిలిచే అర్హత తనకే సొంతమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కి, ప్రియ రాజ్, పూర్ణచందర్, రమేష్, సంజీవరెడ్డి, జస్వాల్, శేఖర్, సందీప్, హితేష్, తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుల ఆకాంక్షలకు గొంతుకగా..యువతకు స్ఫూర్తిగా.. భవిష్యత్తు భారతానికి నాయకుడు రాహుల్ గాంధీ : డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడే యోధుడు భావిభారత ఆశాజ్యోతి రాహుల్ గాంధీ అని – టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. బాలాజీనగర్ డివిజన్ వివేక్ నగర్ లోని ప్రాథమిక పాఠశాలలో డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై కేక్ కట్ చేసి, విదార్థులకు పుస్తకాలు, స్టేషనరీ వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ నిగర్వం, దేశ సేవ పట్ల నిబద్ధత, సామాజిక న్యాయం కోసం మీ నిరంతర కృషి మాకందరికీ ఆదర్శం అని అన్నారు. రాహుల్ గాంధీ ఆయురారోగ్యాలతో, సంతోషంతో, మరెన్నో ఉన్నత లక్ష్యాలను సాధిస్తూ దేశ సేవలో నిరంతరం ముందుకు సాగాలని మనసారా కోరుకుంటున్నాను అని అన్నారు. రాహుల్ గాంధీ దేశానికి విశ్వసనీయత కలిగిన, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే నిజమైన ప్రజానాయకులు. ప్రజాస్వామ్యం సవాళ్లను ఎదుర్కొంటున్న సమయాల్లో, మీ ధైర్యం స్పష్టత మెరుగైన, మరింత సమగ్రమైన భారతదేశం కోసం ఆశను అందిస్తాయి. సత్యం న్యాయం కోసం మీ పోరాటంలో ఈ సంవత్సరం మీకు బలం, ఆరోగ్యం నిరంతర సంకల్పాన్ని తీసుకురావాలి అని అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్యం బలపడుతున్నాయి. ఈ పుణ్యదినాన్ని పురస్కరించుకొని ప్రతి కార్యకర్తలో ఆత్మవిశ్వాసం, సేవాభావం పెరగాలి అని అన్నారు. రాహుల్ గాంధీ ఆశయాలు సాకారం కావాలని మనమంతా కలసి



కృషి చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, సాధు ప్రతాప్ రెడ్డి, సంజీవ్, దేశాల్, ఏం సి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్లు ఫణికుమార్, అరుణ్ గౌడ్, సుధాకర్ రెడ్డి, కొండల్ రెడ్డి, భాస్కర్ సప్పిడి, యూత్ కాంగ్రెస్ నాయకులు జహింగిర్, కూకట్ పల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. సలీం, మైనారిటీ సీనియర్ నాయకులు ముగ్దుమ్, మైఖేల్, బాలయ్య, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు మారుతీ, సీనియర్ మహిళా నాయకురాళ్లు రేష్మా, స్వరూప గౌడ్, బండి సుధ, శ్రీకాంత్, సుల్తాన్, అక్బర్, శ్రవణ్, జిబిన్, అంజి, శ్రీకాంత్, శివ గౌడ్, ఇంద్రనాథ్, పాఠశాల అధ్యాపకులు సృజన, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కుషాయిగూడలో రోడ్ నెంబర్ బోర్డుల ప్రారంభోత్సవం




కాప్రా, మేజర్ న్యూస్:కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుషాయిగూడ మెయిన్ రోడ్ లో ఏర్పాటు చేసుకున్న రోడ్ నెంబర్ బోర్డులను బుధ వారం రోడ్ నెంబర్ 1 బోర్డు (వెంకటేశ్వరస్వామి టెంపుల్ ) వీధి వద్ద బోర్డుల ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ గ్రామపెద్దలు, యువకులు పాల్గొని రోడ్ నెంబర్ బోర్డు వద్ద కొబ్బరి కాయలు కొట్టి పూజ చేశారు. ఈ సందర్భంగా కుషాయిగూడ వెల్ఫేర్ అసో సియేషన్ అధ్యక్షులు సింగి రెడ్డి సోమశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్ లు మాట్లాడుతూ.. కుషాయిగూడ అసోసియే షన్ ఏర్పాటు చేసుకున్న తరువాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. ఇందులో భాగం గానే నేడు కుషాయిగూడ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతీ వీధికి రోడ్ నెంబర్ బోర్డులను ఏర్పాటు చేసుకో వడం జరిగిందన్నారు. కుషాయిగూడ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులందరం కలిసి కట్టుగా కుషాయిగూడ అభివృద్ధికి పాటు పడుతూ ఇతర కాలనీలకు ధీటుగా నిలుపుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా వీరేషం, కొడకండ్ల యాదయ్య, చిత్తుల కిషోర్ గౌడ్, రాగుల వాసుదేవ ముదిరాజ్, చల్లా ప్రభాకర్, చల్లా వెంకటేష్, బలం అనిల్ బాబు, యావపురం రవి, లక్ష్మణ్ గౌడ్, చిందం బాల నర్సింహా వంశరాజ్, బ్రహ్మ చారి, సారా అనిల్ ముదిరాజ్, నాలచెరువుల జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మంలో గురు శిష్య పరంపర భాగమే

రవీంద్ర భారతి , మేజర్ న్యూస్ 19: ఎస్ఎన్ కె నాట్యభారతి 35వ వార్షిక దినోత్సవ వేడుకలు సందర్భంగా ,గురు శిష్య పరంపర' రవీంద్రభారతిలో నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాసర ప్రొఫెసర్ వైస్ ఛాన్సలర్
ఎ. గోవర్ధన్ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ మోటివేషనల్ స్పీకర్ గంప నాగేశ్వర్ రావు, నాట్యాచార్య పసుమర్తి శేషుబాబు, నాట్యాచార్య శాంతిమోహన్ , చిత్ర కళాభూషణ్ బత్తుల బాపూజీ, భమిడిపల్లి నర్సింహ మూర్తి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హిందూ సనాతన ధర్మంలో గురు శిష్య పరంపర భాగమేనన్నారు. గురువులను సన్మానించుకోవడం సంతోషదాయకమన్నారు. ఎస్ఎన్ కె గత 35 సంవత్సరాలుగా విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. కళాలు కళాకారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.




## ది పవర్ ఆఫ్ 3" అవగాహన కార్యక్రమం నిర్వహించిన కేర్ హాస్పిటల్స్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: "ది పవర్ ఆఫ్ 3"ప్రచారంలో భాగంగా కేర్ హాస్పిటల్స్, హైదరాబాద్ లోని పంజాగుట్ట జంక్షన్ లో గురువారం అత్యవసర పరిస్థితుల్లో ప్రతి క్షణం అమూల్యమని గుర్తు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమం అత్యవసర పరిస్థితుల్లో సమయానికి చికిత్స తీసుకోవడం ఎంత ముఖ్యమో తెలుపుతుంది. ప్రతి క్షణం విలువైనప్పుడు ప్రాణాలను రక్షించేందుకు కేర్ హాస్పిటల్స్ యొక్క దృఢమైన నిబద్ధతను బలోపేతం చేయడం లక్ష్యం గా పెట్టుకున్నారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉండే సమయంలో, కేర్ హాస్పిటల్స్ బృందం "సకాల చికిత్స", "నమ్మకమైన నిపుణులు",అత్యవసర సమన్వయ సేవ" అనే ప్లకార్డ్లతో జంక్షన్ వద్ద నిలబడి ప్రజల దృష్టిని ఆకర్షించారు. నగరంలోని బిజీ కూడలిలోనే ఈ కార్యక్రమం చేయడం ద్వారా జనాల్లో నేరుగా ఆరోగ్య అవగాహన పెంచే ప్రయత్నం జరిగింది. ఈ ప్రచారంలో భాగంగా, కేర్ హాస్పిటల్స్ మూడు ముఖ్యమైన హామీలను ప్రజలకు అందించింది, ప్రతి అత్యవసర కాల్‌ను మూడో రింగులోపు తీసుకుంటారు. హైదరాబాద్‌లో ఎక్కడైనా 30 నిమిషాల్లో అంబులెన్స్ చేరుతుంది.. బంజారాహిల్స్ ,హైటెక్ సిటీ, నాంపల్లి,మలక్‌పేట, ముషీరాబాద్ లో ఉన్న కేర్ హాస్పిటల్స్ ఎమర్జెన్సీ విభాగాల్లో డాక్టర్‌లు వెంటనే సేవలు అందిస్తారు. ఈ సందర్భంగా కేర్ హాస్పిటల్స్ సీఎంఎస్ఓ,శలభ్ డాంగ్ మాట్లాడుతూ, "అత్యవసర సమయంలో వేగంగా స్పందించడం, సమిష్టిగా పనిచేయడం వల్లే ప్రాణాలు రక్షించగలుగుతాం. ఈ ప్రచారంలో ప్రతి సందేశం ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని ప్రతిబింబిస్తోంది .ఆ బాధ్యతను మేము గౌరవంగా తీసుకుంటున్నాం,"అని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా కేర్ హాస్పిటల్స్ ప్రజల్లో అవగాహన పెంచుతూ, అత్యవసర సమయాల్లో సమయానుకూల చికిత్స ఎంత కీలకమో తెలుపుతుంది.

# సంకల్ప సభను విజయవంతం చేయాలి

### కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈ నెల 22 తేదీన జరిగే సంకల్ప సభను విజయవంతం చేయాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కోరారు. గురువారం ఆమె, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసి ఏడాది పాలన విజయ వంతంగా పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో కార్పొరేటర్ మాట్లాడుతూ...ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభు త్వం 11 సంవత్సరాల పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో ఏడాది పాలనలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజ కవర్గంలో చేసిన, కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఆమె వివరించారు. ఎంపీ ఈటల రాజేందర్ నేతృత్వం లో సికింద్రాబాద్ లోని ఇంపీరియల్ గార్డెన్ లో జరగబోయే ఈ సభ కు పెద్ద ఎత్తున రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్పొరేటర్లు, నాయకులు హాజ రవుతున్నారని చెప్పారు. ఈ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ పిలుపునిచ్చారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మండవ రాదే శ్యామ్ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మండవ రాదే శ్యామ్ జన్మదినం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్అరోరా ఆయనకు శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, శరత్.అనిల్, సత్య ప్రకాష్, నాగేశ్వరావు, లక్ష్మణ్, చిక్కం వంశీ, పాతూరు గోపి, ప్రకాష్, రాజేష్ రాయ్, సాయి శ్రీనివాస్. ప్రకాష్ చౌదరి,.ప్రభాకర్, దినేష్, మోజెస్, రావెల్, నాని, సురేష్ రెడ్డి, సురేష్, వర్మ , జ్యూస్ శ్రీను, దేవరాజ్. తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడి కేంద్ర-ప్రాథమిక పాఠశాల-అంధుల హాస్టల్

# బస్తీ దవాఖానలను తనిఖీ చేసిన కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: చిన్నారుల్లో పోషకాహార లోపం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడి పాఠశాలల్లో పిల్లలకు అందిస్తున్న ఏగ్ బిర్యానీ చాలా బాగుందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. బుధవారం ఎం.జి.నగర్‌లోని మురాద్‌నగర్,చాచా నెహ్రూనగర్‌లోని అంగన్‌వాడి కేంద్రంను,ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,అంధుల హాస్టల్,బస్తీ దవాఖానలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. అంగన్‌వాడి కేంద్రం పాఠశాలలను సందర్శించి,రిజిస్టర్లను,మెనూ ప్రకారం అందిస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. పిల్లలకు మధ్యాహ్న భోజనంలో అందిస్తున్న ఏగ్ బిర్యానీని పరిశీలించి,రుచి చూసి ఏగఖ బిర్యానీ బేషుగ్గా ఉందన్నారు. పిల్లలకు మెనూ ప్రకారం వారంలో రెండు రోజులు అందించాలన్నారు. అంగన్‌వాడి పాఠశాలలోని పిల్లలు జిల్లా కలెక్టర్‌కు స్వాగత పూర్వకంగా గులాబి పువ్వు ఇవ్వగా,ఆమె చిరు నవ్వుతో స్వీకరించారు. ఏలా చదవుతున్నారు, ఉపాధ్యాయులు బాగా బోధిస్తున్నారా అని అడిగితెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉర్దు మీడియం మురాద్‌నగర్,చాచా నెహ్రూనగర్‌లోని పాఠశాలలను సందర్శించి, పాఠశాలలోగల వాష్ బేసిన్,టాయిలెట్స్‌లను పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. అంధులతో మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అంధులకు మెరుగైన సేవలు అందించాలని, నిరంతరం పర్యవేక్షణ ఉండాలని,ఎప్పటికప్పుడు అంధులకు ఆరోగ్య పరీక్షలు చేయించాలన్నారు.కాంపిటీటివ్ పరీక్షకు సిద్ధం చేయాలని, వారికి నాణ్యమైన ఆహారం అందించాలని, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. బస్తీ దవాఖానాను సందర్శించి, అక్కడి ఓ.పి. వివరాలను మెడికల్ ఆఫీసర్‌ను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్‌రావు, సి.డి.పి.ఓ. రేణుక,వార్డెన్ చిరంజీవి,ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ సాజిద్,డా. కార్తీక్,సూపర్‌వైజర్ రమ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో.....

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




చందానగర్,మేజర్ న్యూస్ : లోక్ సభ ఫ్లోర్ లీడర్ రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా చందానగర్ లో గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ కేక్ కట్ చేసి, పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం జిహెచ్‌ఎంసీ కార్మికులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ భారత దేశ భవిష్యత్ ఆశా జ్యోతి రాహుల్ గాంధీ అని, త్యాగాల కుటుంబం నుండి వచ్చిన నాయకుడు ప్రధాన మంత్రి పదవి అవకాశం వచ్చినా దేశం కోసం పార్టీ కోసం పనిచేస్తున్నారనీ పేర్కొన్నారు.స్వారెస్పీ ప్రాజెక్ట్ పునాది వేసింది, రాహుల్ గాంధీ, తాత జవహర్ లాల్ నెహ్రూ అని తెలిపారు. దేశంలో ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు లేదని, ప్రతిపక్ష నాయకుడుగా, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ ప్రజల పక్షాన ఉన్నారని తెలిపారు. ఈ జన్మదిన వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,కార్డినేటర్ రఘునందహన్ రెడ్డి,మరబోయిన అనిల్ కుమార్ యాదవ్,రఘుపతి రెడ్డి,వీరేందర్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు అలీ,మరెలా శ్రీనివాస్,బాష్పక యాదగిరి,విద్య కల్పన ఏకాంత్ గౌడ్,మన్నెపల్లి సాంబశివరావు, యాలమంచి ఉదయ్,రవి, డివిజన్ అధ్యక్షులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,డిసిసి నాయకులు,సేవాదళ్ నాయకులు మహిళలు,యువకులు పాల్గొన్నారు .

# శానిటేషన్ డ్రైవ్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ సామల హేమ

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ సురేష్ థియేటర్ వద్ద శానిటేషన్ డ్రైవ్ అధికారులతో కలిసి కార్పొరేటర్ సామల హేమ ప్రారంభించారు. మొదటగా సురేష్ థియేటర్, బీదల బస్తీ పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్మికులు శుభ్రపరిచారు. ఈ డ్రైవ్‌లో భాగంగా రోడ్ల మీద పేరుకుపోయిన చెత్త తొలగింపు, డ్రైనేజీ లైన్ల శుభ్రపరచడం, చెట్టుకొమ్మలు, మురుగు నీటి నిల్వలు తొలగింపు, బ్లీచింగ్ పౌడర్ చల్లడం లాంటివి చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా కార్పొరేటర్ సామల హేమ మాట్లాడుతూ పరిశుభ్రత సామూహిక బాధ్యత అని మున్సిపల్ సిబ్బంది మాత్రమే కాదు, ప్రతి ఒక్కరు స్వచ్ఛత పట్ల చొరవ చూపాలి అని అన్నారు. జీహెచ్‌ఎంసి సహకారం ఎంతగానో ఉన్నా, ప్రజల భాగస్వామ్యం లేకపోతే శుభ్రత సాధ్యం కాదు. ప్రతి ఇంటి ముందు శుభ్రంగా ఉంచుకుంటేనే కాలనీల రూపం మారుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ సుభాష్, డి.ఈ.ఈ. వెంకటేష్, ఏ.ఈ. కౌశిక్, శానిటేషన్ జవాన్లు, ఎస్.ఎఫ్.ఐ.లు నాయకులు కరాటే రాజు, శైలెందర్, కృష్ణ, లక్ష్మి, సుజాత, లలిత, పద్మ, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యేను కలిసిన నూతన జలమండలి జనరల్ మేనేజర్లు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రజల కనీస అవసరాలైన మౌలిక వసతుల కల్పనలో రాజీ పడే ప్రసక్తే లేదని, నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.గురువారం వివేకానంద కార్యాలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నూతనంగా నియమితులైన జలమండలి విభాగం జనరల్ మేనేజర్లు ఎమ్మెల్యే గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు.ముందుగా వారికి ఎమ్మెల్యే గాంధీ శుభాకాంక్షలు తెలిపారు.నూతన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలని,ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని , ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు.జిహెచ్‌ఎంసీ జలమండలి ప్రభుత్వ శాఖల పనితీరును సమీక్షిస్తూ అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకుండా ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయంగా పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డిజిఎం లు శరత్ రెడ్డి, అమీరుద్దీన్ నాగ ప్రియ, నరేందర్ రెడ్డి, మేనేజర్లు శ్రీహరి, సునీత , తదితరులు పాల్గొన్నారు.

దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జిపై నుంచి దూకి

# యువతి బలవన్మరణం

- 27 ఏళ్ల సుష్మ అనే యువతి ఆత్మహత్య
- బ్రిడ్జి పైనుంచి చెరువులోకి దూకినట్లు గుర్తింపు




మాదాపూర్,మేజర్ న్యూస్ : దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి పైనుంచి దూకి ఓ యువతి బలవన్మరణానికి పాల్పడింది. మృతురాలిని సుష్మ (27)గా గుర్తించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సికింద్రాబాద్ అడ్డగుట్టలో సుష్మ నివాసముంటోంది. బుధవారం హైటెక్ సిటీలోని ఆఫీస్‌కి పని నిమిత్తం ఆమె వెళ్లింది. రాత్రి తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆఫీస్ మేనేజర్‌కు తండ్రి అంజయ్య కాల్ చేశారు. రాత్రి 10.30 గంటలకే ఆమె బయల్దేరినట్లు మేనేజర్ తెలిపారు.కుమార్తె కనిపించడం లేదంటూ ఉదయం 4 గంటలకు మాదాపూర్ పీఎస్‌లో అంజయ్య ఫిర్యాదు చేశారు. దుర్గం చెరువులో మృతదేహం తేలియాడుతోందని గురువారం ఉదయం 7 గంటలకు పోలీసులకు సమాచారం అందింది. హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికి తీశారు. విచారణ చేపట్టగా, ఆ మృతదేహం సుష్మ గా నిర్ధారించారు.సుష్మ ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితుల నుంచి వివరాలు సేకరిస్తున్నారు.

# ఆసుపత్రిలో పండ్లు ,స్వీట్లు పంపిణీ



రహ్మత్‌నగర్.మేజర్ న్యూస్.. పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా శ్రీరాంనగర్ ప్రభుత్వ హాసుపత్రిలో స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి రోగులకు పండ్లు, స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం సీఎన్.రెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాలలో అభివృద్ధి, ప్రజల సంక్షేమం ఒక్క కాంగ్రెస్ పాలనలోనే సాధ్యపడుతుందని పేర్కొంటు రాహుల్ గాంధీకి జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, హాసుపత్రి సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# స్పైన బిఫిడాతో బాధపడుతున్న యువతికి భారత్‌లో తొలి కోలోనోస్కోపిక్ సీకోస్టోమీ విజయవంతం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : అంకురా హాస్పిటల్ బంజారాహిల్స్‌లో న్యూరో గ్యాస్ట్రోఎంటరాలజీ వైద్యంలో ఘన విజయంగా నిలిచిన మినిమల్ ఇన్వేసివ్ శస్త్రచికిత్సతో, జన్మతః స్పైన బిఫిడా వంటి తీవ్రమైన నర సంబంధిత లోపంతో బాధపడుతున్న 32 ఏళ్ల యువతి స్వతంత్ర జీవనానికి పునాదులు వేశారు. పుట్టుకతోనే పేగు మరియు మూత్రవ్యవస్థలో తీవ్రమైన లోపాలతో బాధపడుతూ, గతంలో నిర్వహించిన అన్‌టిగ్రేడ్ కాంటినెన్స్ ఎనీమా శస్త్రచికిత్స ఫలితం లేకుండా పోవడంతో, ఆమె మలవిసర్జన కోసం పూర్తిగా తల్లిదండ్రులపై ఆధారపడే పరిస్థితిలోకి వెళ్లింది. దశాబ్దాలుగా ఆమెను వేధిస్తున్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని అందించేందుకు అంకురాలోని ప్రఖ్యాత బాల వైద్యశస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ వీవీఎస్ చంద్రశేఖరం, బాల మూత్రవిజ్ఞాన నిపుణులు, గ్యాస్ట్రో ఎంటరాలజీ మరియు హెపటాలజీ నిపుణుడు డాక్టర్ పరిజాత్ రామ్ త్రిపాఠి నేతృత్వంలోని బృందం భారతదేశంలోనే తొలిసారిగా కోలోనోస్కోపిక్ సీకోస్టోమీ విధానాన్ని వినియోగించారు. ఈ ఆధునిక చికిత్సా విధానంలో సంపూర్ణ శస్త్రచికిత్స అవసరం లేకుండా, పెద్దపేగు భాగమైన సీకమ్‌లో కోలోనోస్కోపిక్ మార్గంలో పి ఈ జి ట్యూబ్‌ను అమర్చడం జరిగింది. ఇది శస్త్రచికిత్సా రంగంలో వినూత్న ఆవిష్కరణగా నిలిచింది. గతంలో పేషెంట్ శరీరంలో జరిగిన శస్త్రచికిత్సల వల్ల ఏర్పడిన అంటుకోవడాలు, అంతర్గత కదలికల వల్ల ఈ శస్త్రచికిత్స మరింత క్లిష్టంగా మారినప్పటికీ, సాంకేతిక నైపుణ్యంతో వైద్య బృందం విజయవంతంగా పూర్తి చేసింది. శస్త్రచికిత్స అనంతరం కేవలం 24 గంటల్లోనే ట్యూబ్ ద్వారా సెలైన్ ఫ్లష్ ఇచ్చి, సహజంగా మలవిసర్జన జరగడం మహిళకు జీవితంలో తొలిసారిగా స్వతంత్రంగా మలవిసర్జన చేసిన అనుభూతిని కలిగించింది. పునరుద్ధరణ వేగంగా జరిగి, ఆమెను మరుసటి రోజే ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేయడం విశేషం. ఈ చికిత్స పద్ధతి వల్ల ఆమె నిత్యజీవితంలో స్వతంత్రంగా జీవించగలగడం? కాకుండా, ఆమె జీవన నాణ్యతలో అమూల్యమైన మార్పు చోటు చేసుకుంది. ఇలాంటి కష్టసాధ్యమైన చికిత్సలు, ప్రత్యేకించి స్పైన బిఫిడా వంటి వ్యాధులతో బాధపడేవారికి ఒక పెద్ద ఆశాజ్యోతి. ప్రస్తుత శస్త్రచికిత్స అనుభవం ఈ తరహా సమస్యలతో పోరాడుతున్న అనేకమంది రోగులకు మార్గదర్శకంగా నిలుస్తుందని డా. చంద్రశేఖరం తెలిపారు. "ఈ విధానం సాంకేతికంగా ఎంత క్లిష్టమైనదైనా, సరైన ప్రణాళికతో, సమగ్ర అవగాహనతో రోగికి ఉత్తమ ఫలితాలను అందించవచ్చు" అని ఆయన వివరించారు. ఈ ఘనవిజయానికి కారణమైన వైద్యబృందానికి అభినందనలు తెలియజేస్తూ, డాక్టర్ పరిజాత్ రామ్ త్రిపాఠి మాట్లాడుతూ, "ఇదే తరహాలో మరెన్నో రోగులకు మేము ఉపశమనం కలిగించాలన్నది మా లక్ష్యం. ఈ చికిత్స ఒక మార్గదర్శక నమూనా అవుతుంది" అని చెప్పారు. ఇదిలా ఉండగా, అంకురా హాస్పిటల్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డా. కృష్ణప్రసాద్ వున్నం మాట్లాడుతూ, "అంకురాలో మేము సంప్రదాయ వైద్యానికి దీటుగా ఆధునిక వైద్య పరిష్కారాలను అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. మానవతా దృక్కోణంతో, క్లినికల్ అద్భుతతను మేళవించి సేవలందించడంలో మేము కట్టుబడి ఉన్నాం. ఈ చికిత్స మాదిరిగానే ప్రతీ మహిళ, ప్రతీ తల్లి, ప్రతీ చిన్నారికి శ్రేయస్సు చేకూరాలన్నదే మా అభిలాష" అని తెలిపారు. ఈ విజయవంతమైన చికిత్సతో, అంకురా హాస్పిటల్ తల్లులు మరియు పిల్లలకు నిబద్ధంగా, అత్యుత్తమ వైద్యసేవలతో పాటు, సాంకేతిక కృషిలోనూ దేశంలో ముందువరుసలో నిలుస్తోందని స్పష్టమవుతోంది.

# బీజేపీ...'సంకల్ప సభ' ను విజయవంతం చేయాలి : మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి విజయవంతంగా 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఈ నెల 22 వ తేదీన సికింద్రా బాద్ ఇంపీరియల్ గార్డెన్ లో జరగబోయే 'సంకల్ప సభ' ను విజయవంతం చేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కోరా రు. బుధవారం సంకల్ప సభకు సంబంధిం చిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ...ప్రధాని మోదీ నాయకత్వం లో 11 ఏళ్ళు పాలన , మల్కాజిగిరి ఎంపీగా తన ఏడాది విజయవంత పాలన పురస్కరిం చుకుని సంకల్ప సభ నిర్వహిస్తున్నట్లు చెప్పా రు. ఈ సభకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, సహచర ఎంపీలు, జాతీయ నేతలు హాజరవుతున్నారని తెలిపారు.

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సేవా, సుపరి పాలన, పేదల సంక్షేమమే ధ్యేయంగా నీతి, నిజాయితీ, నిష్కలంకమైన ప్రభుత్వాన్ని దేశ ప్రజలకు అందిస్తుందన్నారు. తీవ్రవాదం, ఉగ్రవాదాన్ని అణిచివేయడంతో పాటు దేశ భద్రత, సమగ్రతను కాపాడటంలో రాజీలేని విధానంతో కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల మన్ననలు పొందిందని తెలిపారు. ఆర్టికల్ 370 రద్దుతో కాశ్మీర్ భారత్ లో అంతర్భాగ మని ప్రపంచానికి చాటి చెప్పడం జరిగిందని అన్నారు. పాకిస్థాన్ పై సర్జికల్ స్ట్రైక్, ఆపరే షన్ సింధూర్ తో ఉగ్ర వాదులను మట్టుబెట్టి, ఉగ్రవాద



స్థావరాలను ధ్వంసం చేసి,పాకిస్థాన్ ను చావుదెబ్బ తీసిన ఘనత నరేంద్ర మోడి ప్రభుత్వానిదే నని స్పష్టం చేశారు. ఈ సంద ర్భంగా ఏడాది పాలనలో మల్కాజిగిరి పార్ల మెంట్ నియోజకవర్గంలో చేసిన అభి వృద్ధి పనులు, చేయబోతున్న అభివృద్ధి ప్రతిపాదన లతో కూడిన పనులను ఎంపీ వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మేకల మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి డివిజన్ లో... రూ 43 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో దాదాపు రూ 43 లక్షల అంచనా వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభమైనాయి. వెస్ట్ శ్రీకృష్ణానగర్ లో రూ 8 లక్షలతో స్టోర్మ్ వాటర్ డ్రైన్, భ్రమరాంబికానగర్ లో రూ 35 లక్షలు సీసీ రోడ్డు రిస్టోరేషన్ పనులను మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ ప్రారంభించారు. అనంతరం ఆయన కృపా కాంప్లెక్స్, వెస్ట్ శ్రీకృష్ణ నగర్, కృష్ణనగర్ తది తర కాలనీలలో పర్యటించి ప్రత్యేక పారిశు ధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భం గా శ్రవణ్ మాట్లాడుతూ..కోట్లాది రూపాయ లు వెచ్చించి మల్కాజిగిరి డివిజన్ అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మిగిలిన అభివృద్ధి పనులు త్వరలోనే పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజి గిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రాజు, మెడి కల్ ఆఫీసర్ మంజుల, వాటర్ వర్క్స్ నవీన్, ఇంజనీరింగ్ ఏ. ఈ నవీన్, రమేష్, శానిటరీ సూపర్ వైజర్ శ్రీనివాస్, బీజేపీ నాయకులు నందు, సంజీవ్, నాని, రామకృష్ణ, శ్రీనివాస్, వెంకటేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# రసాయన శాస్త్రంలో జ్యోత్స్న మెండాకు పీహెచ్‌డి



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని జ్యోత్స్న మెండా డాక్టరేట్ కు అర్హత సాధించారు. యూపీఎల్సీలో డిజైన్ విధానం ద్వారా నాణ్యత యొక్క వినియోగం, ఎంచుకున్న మోతాదు రూపాలు, వాటి స్థిరత్వం కోసం విశ్లేషణాత్మక పద్ధతి అభివృద్ధి, ధ్రువీకరణపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. ఫణి రాజా గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ జ్యోత్స్న చేసిన ఆదర్శప్రాయమైన పరిశోధన విశ్లేషణాత్మక (అనలిటికల్) రసాయన శాస్త్ర రంగానికి ఎంతో ఉపకరిస్తుందన్నారు. ఈ అధ్యయనంలో ఆమె రెమోగ్లిఫ్లోజిన్, టెనెలిగ్లిప్టిన్,ఓలాన్జాపైన్, సమిడోర్ఫాన్, రిటోనావిర్, దారుసవిర్ తో సహా వివిధ ఔషధ సమ్మేళనాల అంచనా కోసం ఆర్ పి - యూపీ ఎల్ విశ్లేషణాత్మక పద్ధతులను అభివృద్ధి చేయడం, ధృవీకరించడంపై దృష్టి సారించినట్టు తెలిపారు. అంతర్జాతీయ హార్మోనైజేషన్ కౌన్సిల్ (సీపీహెచ్) మార్గదర్శకాలకు అనుగుణంగా అభివృద్ధి చేసిన ఈ పద్ధతులు,తక్కువ రన్ టైములు, తక్కువ ఫ్లో రేట్లను ఉపయోగించు కుంటూ అధిక ఖచ్చితత్వం, ఖచ్చితత్వం, సున్నితత్వం, దృఢత్వాన్ని ప్రదర్శించాయన్నారు. ఈ పరిశోధన నాణ్యత ద్వారా డిజైన్ సూత్రాలను, ప్రయోగాల రూపకల్పన సూత్రాలను సమర్థవంతంగా వర్తింపజేసి, పద్ధతి విశ్వసనీయతను నిర్ధారించడానికి, ముఖ్యంగా ఔషధ విశ్లేషణ, స్థిరత్వ అధ్యయనాలకు ప్రయోజనం చేకూరుస్తుందని వివరించారు.

డాక్టర్ జ్యోత్స్న సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు,గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం,పలు విభాగాల అధిపతులు ,అధ్యాపకులు, సిబ్బంది అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.గీతం అత్యాధునిక పరిశోధనలను ప్రోత్సహిస్తూ, స్కాలర్ల విద్యా నైపుణ్యాలను పెంపొందిస్తోందని తెలిపారు.

# మౌలాలి డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి

## కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తున్నానని స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. బుధవారం మౌలాలి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లోని స్మశాన వాటిక సమీపంలో రూ 15 లక్షల జిహెచ్ఎంసి నిధులతో నూతనం గా నిర్మించబోయే సీసీ రోడ్డు పనులను ఆమె కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంత రం కార్పొరేటర్ మాట్లాడుతూ..మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ సహకారంతో మంజూరు అవుతున్న నిధులతో మౌలాలి డివిజన్ లోని పలు కాలనీలలో వివిధ అభి వృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు. కాలనీలలో ఏమైనా సమస్యలుం టే తన దృష్టికి తీసుకుని వస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్ర మంలో శోభ,నర్మదా,నర్సింగ్ రావు,లతా, వంశీ రెడ్డి, పృథ్వీ, అభిషేక్,శరత్, బుల్లెట్ సాయి, బీజేపీ మౌలాలి డివిజన్ ప్రెసిడెంట్ శివ గౌడ్, మాజీ అధ్యక్షుడు సాయిబాబు, సీనియర్ నాయకులు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, మల్లారెడ్డి, శ్రీనివాస్, నటరాజ,రమ ణ, ప్రసాద్ చౌదరి, శాంతరామ్ తదితరులు పాల్గొన్నారు.




లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎం.పీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఖైరతాబాద్ డివిజన్ బిస్తివాడ, ఏసీ గార్డ్స్ లో గల తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి. విజయ రెడ్డి విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, విద్యార్థులకు క్యారం-బోర్డులు, షటిల్ కాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సి. వాజీదా, కోఆర్డినేటర్ శాంభవి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. మేజర్ న్యూస్/ హైదరాబాద్

# మైనంపల్లి సహకారంతో సీసీ రోడ్డు నిర్మాణం : పోతుల వినోద్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సహకారంతో హనుమాన్ నగర్.లో సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం కావడంతో సంతోషంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ అన్నారు. బుధవారం హనుమాన్ నగర్ లో ప్రారంభమైన సీసీ రోడ్డు పనులను ఆయన స్థానికులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వినోద్ యాదవ్ మాట్లాడుతూ...హనుమాన్ నగర్ లో రోడ్డు లేక స్థానికులు గత కొన్ని సంవత్స రాల నుంచి తీవ్ర ఇబ్బంది పడుతున్నా పట్టించుకునే నాధుడే లేదన్నారు. స్థానికులు ఈ సమస్యను ప్రస్తుత కార్పొరేటర్ ను, స్థానిక అధికారులను అందరి దృష్టికి తీసుకు ని వెళ్ళినా ఎలాంటి ఫలితం లేదన్నా రు. దీంతో కాలనీ వాసులు అందరం మైనంపల్లి హనుమంతన్న ఇంటికి వెళ్లి రోడ్డు సమస్యను ఆయనకు చెప్పుకోగా, వెంటనే ఆయన స్పం దించారని చెప్పారు. సంబంధిత ఉన్నతాధి కారులకు మైనంపల్లి హనుమంతన్న ఫోన్ చేసి, అప్పటికప్పుడు నిధులు మంజూరు చేయించడంతో నేడు హనుమాన్ నగర్ లో సీసీ రోడ్డు పనులు ప్రారంభమైనాయని తమకు చాలా సంతోషంగా ఉందన్నారు.

ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావుకు స్థానికులు అందరి తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జై మైనంపల్లి హన్మంతన్న....జై కాంగ్రెస్ అంటూ హనుమా న్ నగర్ కాలనీ వాసులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయ కులు హమీద్, వెంకన్న, షకీల్, నరసింగరావు, సలీం, నరసిం హ, జగదీష్, పాండురంగా చారి, అజయ్, మల్లేష్, ప్రేమ్, హనుమాన్ నగర్ కాలనీ వాసులు బిక్షపతి, లక్ష్మణ్, శోభ, రాణి ,చారి, రేఖ, శివ, అబ్దుల్, సన్నీ రెడ్డి ,షబ్బీర్, ఖలీల్ ,అంజన్న, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# వీ-గార్డ్ లక్జిక్యూబ్ వాటర్ హీటర్ శ్రేణి ఆవిష్కరణ




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతీయ గృహోపకరణాల రంగంలో విశ్వసనీయతకు నిలయమైన వీ గార్డ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, తన నూతన లక్జిక్యూబ్ వాటర్ హీటర్ శ్రేణిని ఆవిష్కరించింది. ఆధునిక సాంకేతికతను ఆకర్షణీయ రూప కల్పనతో మిళితం చేసిన ఈ సిరీస్, వినియోగదారులకు ఒక ప్రత్యేకమైన స్నానానుభూతిని అందించనుంది. లక్జిక్యూబ్, లక్జిక్యూబ్ డీజీ, లక్జిక్యూబ్ స్మార్ట్ అనే మూడు విభిన్న మోడళ్లలో ఈ శ్రేణి లభిస్తుంది.వినియోగదారుల అభిరుచుల ప్రకారం అభివృద్ధి చెందిన ఈ శ్రేణి, శక్తి సామర్థ్యంతో పాటు సౌందర్యాన్ని కలగలిపినదే. ఈ శ్రేణిలోని హీటర్‌లు థర్మోక్లైన్ సాంకేతికతతో రూపొందించబడ్డాయి. చల్లని నీరు వేడి నీటిని కలగలపకుండా నిరోధించే ఈ విధానం, 38 శాతం ఎక్కువ వేడి నీటిని అందించగలదు. ఇది వీ గార్డ్ కంపెనీ ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన సాంకేతికతగా పేటెంట్‌కి దరఖాస్తు చేయబడింది.

ఇది సమకాలీన స్మార్ట్ హోమ్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడింది. వినియోగదారులు వీ గార్డ్ స్మార్ట్ అనువర్తనం ద్వారా ఈ హీటర్‌ను దూరంగా నుంచే నియంత్రించవచ్చు. వాయిస్ ఆదేశాల ద్వారా అలెక్సా, గూగుల్ హోమ్ వంటివాటితో అనుసంధానించి, చేతుల పని లేకుండానే వాడుకోవచ్చు. ఈ ప్రత్యేకతతో కూడిన ఎల్‌ఈడి కాంతులు, నీటి వేడి స్థాయిని చూపుతూ, చుట్టూ అందాన్ని కూడా పెంపొందిస్తాయి. వినియోగదారులు ముందే సిద్ధం చేసిన కాంతి మోడ్‌లను ఎంపిక చేసుకోవచ్చు. వీలైన షెడ్యూళ్లు, రియల్‌టైమ్ విద్యుత్ వినియోగాన్ని చూపించే ఫీచర్లు, హాలిడే మోడ్, చైల్డ్ లాక్, లక్సెసెన్స్ స్వీయ విశ్లేషణ వ్యవస్థతో వినియోగదారుల సౌకర్యాన్ని గణనీయంగా పెంచాయి. ఈ హీటర్ 0.8 మెగా పాస్కల్ వరకు నీటి పీడనాన్ని తట్టుకోగలదు. తుప్పును నిరోధించే శరీరం, అధిక నాణ్యత గల ట్యాంకు, శక్తివంతమైన హీటింగ్ ఎలిమెంట్‌ను కలిగి ఉంది.

వీ గార్డ్ మేనేజింగ్ డైరెక్టర్ మిథున్ చిట్టిలపిల్లి మాట్లాడుతూ "లక్జిక్యూబ్ శ్రేణి ద్వారా మేము కేవలం ఓ ఉత్పత్తిని కాదు, ఆధునిక జీవనశైలిని వినియోగదారులకు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం" అన్నారు.కంపెనీ డైరెక్టర్, ముఖ్య కార్యకలాపాల అధికారి రామచంద్రన్. వి మాట్లాడుతూ "రాబోయే వర్షాకాలానికి ముందే, ఈ శ్రేణి దక్షిణ భారతదేశ మార్కెట్‌లో విస్తృతంగా స్పందన పొందుతుందని విశ్వసిస్తున్నాం" అన్నారు. ఈ సిరీస్‌కు బీఈఈ సంస్థ 5 నక్షత్రాల శక్తి మానం ఇచ్చింది. ఉత్పత్తికి 3 సంవత్సరాలు, హీటింగ్ భాగానికి 4 సంవత్సరాలు, లోపలి ట్యాంక్‌కు 10 సంవత్సరాల హామీ కలదు. లక్జిక్యూబ్ శ్రేణి ప్రస్తుతం దక్షిణ భారతదేశంలోని వీ గార్డ్ అనధికార విక్రయ కేంద్రములలో లభ్యమవుతుంది.

# పేదల వైద్య సేవలకు సహకారం -ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన శ్రీనివాస్ నగర్ నివాసి మైత్రి చేతన్ కార్తీక్ అనారోగ్యంతో సతమతమవుతున్న దశలో సమాచారం అందుకున్న స్థానిక శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అతని వైద్య చిక్సి నిమిత రూ.2.50 లక్షల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్‌ఓసి పత్రాన్ని సీతాఫలమండిలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో గురువారం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలకు నాణ్యమైన వైద్యం భారంగా మారిన దశలో వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని, సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలకు సీతాఫలమండిలోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని పద్మారావు గౌడ్ సూచించారు.



# చిలకలగూడా ప్రభుత్వ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో నూతనంగా ప్రారంభించిన 1వ తరగతి విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం




సీతాఫలమండి, మేజర్ న్యూస్: ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో చిలకలగూడా ప్రభుత్వ పాఠశాలలో కొత్తగా ప్రారంభించిన కేజీ, యుకెజి, 1వ తరగతి విద్యార్థులకు సామూహికంగా అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్లానింగ్ కమీషన్ వైస్ చైర్మన్ మరియు రాష్ట్ర ప్రజా వాణి ఇంచార్జ్ డా. జి. చిన్నారెడ్డి గౌరవ అతిథిగా మారేడుపల్లి మండల ప్రత్యేకాధికారి సూర్య ప్రకాష్ ప్రత్యేక అతిథులుగా సికింద్రాబాద్ జోన్ డిప్యూటీ ఈ.ఓ. జి. శ్రీధర్, మారేడ్‌పల్లి మండల డిప్యూటీ ఐఓఎస్ మదన్ మోహన్ రెడ్డి, హిందూ, ముస్లిం, క్రైస్తవ మత గురువులు అశోక్, షేక్ యూఇస్, ప్రకాశం సిపిఐ సికింద్రాబాద్ ఇంచార్జ్, కె. శ్రీనివాస్, ప్రవీణ కుమార్, పేరెంట్స్, టీచర్స్ హాజరయ్యారు. చిన్నా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు వేసి పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగింది తెలిపారు.



కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిట్టా సునీల్ కుమార్ యాదవ్ అధ్యక్షతన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు రాహుల్ సింగ్ మల్కాజ్గిరి యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిట్టా సునిల్ యాదవ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్ చేతుల మీదుగా పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణ రాజ్ పుత్, జ్యోతి, మహేందర్, చైతన్య రెడ్డి, యశ్వంత్ యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ హరిచందన దాసరికి పుష్పగుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలిపిన జిల్లా రెవెన్యూ-వివిధ శాఖల అధికారులు









సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా హరిచందన దాసరి పదవీ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో , జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో ప్రత్యేకంగా నూతన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి గారిని జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జె. వెంకటి, హైదరాబాద్ రెవెన్యూ డివిజన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీదేవి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వెంకటి,సమాచార,పౌర సంబంధాల జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ అబ్దుల్ కలీంలు మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలియజేశారు.

# బేగంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కమ్యూనిటీ కనెక్ట్ కార్డన్ సర్చ్ నిర్వహించిన నార్త్ జోన్ డి.సి.పి. రాశ్మి పెరుమల్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నార్త్ జోన్ డి.సి.పి.రాశ్మి పెరుమల్ ఆధ్వర్యంలో బేగంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంజీవయ్య పార్క్,రైల్వే స్టేషన్,ఎన్.బి.టి.నగర్,పాటిగడ్డ,ఓల్డ్ పాటిగడ్డ ప్రాంతాల్లో కార్డెన్ సర్చ్‌ను నిర్వహించారు. ఈ సర్చ్‌లో 200 మందివరకు పోలీసు అధికార,సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో .సి.పి.,ఇన్‌స్పెక్టర్,డి.ఐ.,ఎస్.ఐ.లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కూకట్పల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కూకట్పల్లి డివిజన్ కు సంబంధించి పలు సమస్యలపై కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, అధికారులతో కలిసి గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా కూకట్పల్లి నల్లచెరువును పరిశీలించి సుందరీకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్ అధికారులతో సమన్వయపరచుకుని సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని హైడ్రా అధికారులకు తెలిపారు. అనంతరం వివిధ విభాగాల అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. డివిజన్లోని కాలనీలు బస్తీలకు చెందిన అసోసియేషన్ సభ్యులు కూడా పాల్గొని వారి కాలనీలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందించారు. కొన్ని కొన్ని చోట్ల వర్షం వస్తే డ్రైనేజ్ పొంగిపొర్లుతున్నాయని అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ పనులు, రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఆ వినతి పత్రాలు అందించి సత్వరమే పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కూకట్పల్లి నా పుట్టిన ఊరు అని ఇక్కడి ప్రజలకు ఏ లోటు రాకుండా చూసుకునే బాధ్యత నాపై ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. గత పది ఏళ్ల కాలంలో కూకట్పల్లిలోని అన్ని సమస్యలను పరిష్కరించామని అన్నారు. రోడ్లు, డ్రైనేజ్, పార్కులు పురాతన దేవాలయాలు పునర్నిర్మాణం, ప్రజలకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలకు లోటు లేకుండా చేసామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇంకా పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్ని విభాగాల అధికారులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంకల్ప సభ కరపత్రం విడుదల చేసిన మల్లారెడ్డి



కొంపల్లి మేజర్ న్యూస్ : దుండిగల్ మున్సిపల్ బీజేపీ ఆధ్వర్యంలో అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన సికింద్రాబాద్ సిక్ విలేజ్ ఇంపీరియల్ గార్డెన్ లో ఈ నెల 22న ఉదయం 10 గంటల నుండి నిర్వహించే సంకల్ప సభ కరపత్రాన్ని గురువారం బీజేపీ జిల్లా అధ్యక్షులు డా.ఎస్ మల్లారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప సభ, ఎగ్జిబిషన్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కుల మత ప్రాంతాలకు అతీతంగా ఈ కార్యక్రమానికి విచ్చేసి నరేంద్ర మోడీ పాలన సాధించిన ఎన్నో గొప్ప విజయాలు తెలంగాణ ప్రజనీకానికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి విగ్నేష్వర్, రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు డి శ్యామ్ రావ్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి భానుగౌడ్, సీనియర్ నాయకులు ఏ. మల్లేష్ యాదవ్, ఆకుల మల్లేష్, ఆర్ నర్సింహా చారీ, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి ఒక సంజీవని లాంటిది : నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : .అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక సంజీవని లాంటిదని, ఈ నిధి ద్వారా ఎన్నో కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని నర్సారెడ్డి భూపతిరెడ్డి తెలిపారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీలోని బౌరంపేట్ గ్రామ నివాసి వెంకట్రామ్ శివ ప్రసాద్ రెడ్డికి సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఓ వరమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాదిరెడ్డి, జిల్లా ఫిషర్మెన్ కాంగ్రెస్ అధ్యక్షులు పోచి మహేశ్ ముదిరాజ్, దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతకింది సురేశ్, దుండిగల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి అర్కల విజయ్ గౌడ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎర్రగడ్డ... పార్లమెంట్ సభ్యులు, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినమును పురస్కరించుకొని ఎర్రగడ్డ డివజన్ కాంగ్రేస్ పార్టీ నాయకులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్న అనంతరం వారు మాట్లాడుతూ రాజకీయాలలో యువతకు అవకాశం ఉండా లన్న సంకల్పముతో ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన నాయకులు రాహుల్ గాంధీ అని కొనియాడుతూ కులమతాలకతీతంగా ప్రజలందరికి సంక్షేమ ఫలాలు అందాలి అలాగే దేశ అభివృద్ధిలో ఎలాంటి లోటు ఉండకూ డదు అన్నదే కాంగ్రేస్ పార్టీ ఎజండా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోసిన్ ఖురెషి , ఎర్రకృష్ణ కుమార్, నర్సింగ్ రావు, మొహమ్మద్ సర్దార్,ఆకాష్ , శ్రీనివాస్, జాహంగీర్, హరికృష్ణ , భిక్షపతి, షఫి, మధు, సిద్ది రెడ్డి, శివకుమార్, దీపక్ కాంబ్లీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దశలవారీగా ప్రతీ సమస్యకు శాశ్వతంగా పరిష్కారం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యమని, ప్రజల తన దృష్టికి తీసుకువచ్చే ప్రతీ సమస్యను దశలవారీ శాశ్వతంగా పరిష్కరించి, మరిన్ని సదుపాయాలు కల్పించేందుకు చొరవ తీసుకుంటున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, యాదవ సంఘ సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## ప్రభుత్వ భూముల్లో కాన్ఫైర్ నిర్మాణ అనుమతులు రద్దు చేయాలి : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ సాయి నగర్ కమాన్ అనుకొని సర్వేనెంబర్ 141 ప్రైవేట్ ల్యాండ్ లో భూమి చూపిస్తూ సర్వేనెంబర్ 142 ప్రభుత్వ భూమి 6.5 గుంటలు ఆక్రమించుకొని అక్రమా అనుమతులు పొందడమే కాకుండా నిర్మాణ అనుమతులు రద్దు చేసి కాన్ఫైర్ నిర్మాణ సంస్థపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. గురువారం ప్రభుత్వ భూముల్లో అనుమతులు ఇచ్చిన మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని నిజాంపేట్ కార్పొరేషన్ మేనేజర్, టౌన్ ప్లానింగ్ అధికారులకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ 2023లో టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా సర్వే నెంబరు 141 చూపిస్తూ2280 చ. మీ విస్తీర్ణంలో జీ౦5 అంతస్తుల భవన్ నిర్మాణానికి నిబంధనలకు విరుద్ధంగా మాన్యువల్ అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. కానీ నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలో సర్వే నెంబర్ 142 ప్రభుత్వ భూముల్లో దాదాపు 10 కోట్ల విలువైన 800 గజాల స్థలమాక్రమించుకొన్నారని, ఈ నిర్మాణంపై నవంబర్లోనే ఫిర్యాదు చేయడం జరిగిందని, మా ఫిర్యాదు మేరకు సర్వే చేసిన రెవెన్యూ అధికారులు కాన్ఫరెన్స్ డెవలపర్ కన్స్ట్రక్షన్ నిర్మాణం జరుగుతున్న ప్రాంతం నందు సర్వే నెంబర్142 వచ్చి పరిశీలించారని తెలిపారు. ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణంపై బాచుపల్లి ఎమ్మార్వో కాన్ఫైర్ డెవలపర్స్ కన్స్ట్రక్షన్ అనుమతులు రద్దు చేయాలని మున్సిపల్ కమిషనర్ కి లేఖ రాయడం జరిగిందన్నారు. కంపేర్ కన్స్ట్రక్షన్ సంస్థ నిర్మాణం పనులు రెవెన్యూ అధికారులు అడ్డుకుంటున్నారని హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు కూడా తీర్పు నందు స్పష్టంగా నిర్మాణంలో సర్వే నెంబర్ల, అనుమతుల ప్రకారం నిర్మాణంలో ఏమైనా అవకతవకలు ఉంటే మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవచ్చుని స్పష్టంగా తెలిపారని అన్నారు. ప్రభుత్వ స్థలంలో అనుమతులు లేకుండా ఆక్రమించుకొని కాన్ఫర్ డెవలపర్స్ నిర్మాణం చేస్తున్నారని, అనుమతులు రద్దు చేయాలని బాచుపల్లి ఎమ్మార్వో పూర్తి నివేదిక (26/5/2025) మున్సిపల్ కమిషనర్ కి సమర్పించిన ఇప్పటివరకు అనుమతులు రద్దు చేయకపోవడంలో ఆంతర్యమేమిటో నిజాంపేట్ కమిషనర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, ముఖేష్, ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## శుభకాంక్షలు తెలిపిన టి.జి.ఓ.హైదరాబాద్ జిల్లా నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్ జిల్లా నూతన కలెక్టర్‌గా హరిచందన దాసరి పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా టి.జి.ఓ. హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణ యాదవ్,కార్యదర్శి ఎం.ఏ. అబ్దుల్ ఖాదర్,అసోసియేట్ ప్రెసిడెంట్ జి. ఆశన్న,ఉపాధ్యక్షులు డా. ఎన్. సురేందర్,కోశాధికారి ఎం.వి. రమణ,శ్రీరాములు,డి.ఈ.ఓ. ఆర్. రోహిణి,నర్సింహా చారి,ఆర్గనైజింగ్ సెక్రెటరి గౌస్ హుస్సేన్ అలీ, ఏ. రాజశేఖర్ తదితరులు మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్‌నుకల్సి మొక్కను అందజేసి శుభకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా గురువారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ భవిష్యత్ ఆశా జ్యోతి రాహుల్ గాంధీ అని, త్యాగాల కుటుంబం నుండి వచ్చిన నాయకుడు ప్రధాన మంత్రి పదవి అవకాశం వచ్చినా దేశం కోసం పార్టీ కోసం పనిచేస్తున్నారనీ పేర్కొన్నారు. అనంతరం పార్టీ డెవలప్మెంట్ కు కొరకు సమావేశం ఏర్పాటు చేసి చర్చలు జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మనోరంజిత మెమోరియల్ హైస్కూల్‌లో అదనపు గదుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఏమ్మెల్యే టి. రాజాసింగ్

అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జి,మేజర్‌న్యూస్ః కేశవ మెమోరియల్ మేనేజ్‌మెంట్ సారథ్యంలో అబిడ్స్ బొగ్గులకుంట ఏండోమెంట్ కమీషనర్ కార్యాలయం ఏదురుగానున్న మనోరింజిత మెమోరియల్ హైస్కూల్‌లో నూతనంగా ఇంగ్లీషు మీడియం-స్కూల్ బిల్డింగ్ రెన్నోవేషన్ ప్రారంభోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేశవ మెమోరియల్ సంస్థ భారతీయ సంస్కృతి,సాంప్రదాయాలను కాపాడడంలో ఎంతో ముందుంటుందని, ఈ సంస్థ ఆధ్వర్యంలోనే మనోరంజిత మెమోరియల్ హైస్కూల్‌కూడ మరింత ప్రగతిని సాధించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బి.జ్యోతి,కార్యదర్శి డా. ఎ.వి. సుబ్రమణ్యంలు ప్రత్యేకంగా ఏమ్మెల్యే టి. రాజాసింగ్‌ను ఘనంగా సత్కరించారు.




# పెండింగ్ పనులను పూర్తి చేయండి

## కలెక్టర్‌ను కలిసిన కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్





అల్లాపూర్, మేజర్‌న్యూస్ : చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని అల్లాపూర్ డివిజన్ సమస్యలపై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలి మాను చౌదరిని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ సబిహాగౌసుద్దీన్ పలువురు కార్పొరేటర్‌లు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మట్లాడుతూ డివిజన్ పరిధిలోని పలు సమస్యలపై కలెక్టర్‌తో చర్చించారు.

# రాహుల్ గాంధీ యువతరానికి ఆదర్శం

## డాక్టర్ పి.వి. రవిశేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : రాహుల్‌గాంధీ యువతరానికి ఆదర్శం అని ఆయన ఆలోచనలు అనుసర మార్గం అని రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పివి రవిశేఖర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు, పార్టీ జాతీయ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి యువజన కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి గురువారం శ్రీరామ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వార్డులలోని రోగులకు పండ్లు, పంపిణీ చేసారు. ఎప్పటికప్పుడు లోక్‌సభలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ దేశం కోసం నానమ్మను, తండ్రిని పోగొట్టుకొని ప్రధానమంత్రి పదవి అవకాశం వున్నా త్యాగం చేసిన రాహుల్‌గాంధీకి హృదయ పూర్వక అభినందనలు అన్నారు. కార్యక్రమములో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నవనీత్‌రాజ్, డాక్టర్ జాన్సీ, డాక్టర్ భావన, యువజన కాంగ్రెస్ నాయకులు వినోద్ కుమార్, గురునాథ్‌రావు, వినయ్ కుమార్ నాగరాజ్, కార్తీక్, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాలను సాధించాలి : ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 19) ః విద్యార్థులు లక్ష్యాలను నిర్ధేశించుకుని వాటిని సాధించే దిశగా చదవాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. రాహుల్‌గాంధీ 55వ పుట్టినరోజు సందర్భంగా చేవెళ్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించి కేక్‌కట్ చేశారు. అనంతరం 10వ తరగతిలో టాపర్లుగా నిలిచిన 11మంది విద్యార్థులకు రూ.55వేలు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ప్రజలకు సేవ చేయాలన్నారు. లక్ష్యాలను ఏర్పర్చుకుని వాటిని సాధించి నియోజకవర్గానికి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. రానున్న రోజుల్లో దేశానికి రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు. రాహుల్‌గాంధీ పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంఈవో పురన్‌దాస్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ రాజేంద్రప్రసాద్, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, జిల్లా ఉపాధ్యక్షులు బండారి అగిరెడ్డి, పడాల రాములు, మాజీ సర్పంచ్‌లు దవాల్గారి గోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పడాల ప్రభాకర్,నరేందర్,మహేష్‌గౌడ్, మాణిక్యంలు ఉన్నారు.

# బల్దియా సర్కిల్-13 టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి. మంత్రి సుమన ఆకస్మిక మృతి

## మంత్రి సుమన మృతదేహానికి నివాళులు అర్పించిన ఖైరతాబాద్ జోనల్ అధికార,సిబ్బంది



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జి,మేజర్‌న్యూస్ః బల్దియా సర్కిల్ -13 టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి. మంత్రి సుమన (51) అనారోగ్యంతో మంగళవారం రాత్రి 10.00 గంటల సమయంలో యూసుఫ్‌గూడలోని తన ఇంట్లోనే ఆకస్మికంగా మృతి చెందారు. మంత్రి సుమన బల్దియా సర్కిల్ -13 ఏ.సి.పి.గా గత ఆరు నెలలక్రితం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆమె గత కొంత కాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా,సోమవారం క్యాన్సర్ ఆసుపత్రినుంచి డిశ్చార్జి అయి, ఇంటికి చేరుకున్నారు. అయితే మంగళవారం రాత్రి ఆకస్మికంగా ఆమె మృతి చెందారు. దీంతో ఆమె కుటుంబంలో,సర్కిల్ -13 కార్యాలయంలో విషాధ ఛాయలు నెలకున్నాయి. ఈ సందర్భంగా ఏ.సి.పి. మంత్రి సుమన మృతిపట్ల బుధవారం ఖైరతాబాద్‌లోని జోనల్ కార్యాలయం ప్రాంగణంలో టౌన్ ప్లానింగ్ సర్కిల్-13 ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి సభను ఏర్పాటు చేసి, ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ శ్రద్ధాంజలి కార్యక్రమంలో సి.సి.పి. శ్రీనివాస్,సి.పి.సాంబయ్య,ఏ.సి.పి. సంతోష్,శ్రీనివాస్, సైదుద్దీన్,సెక్షన్ ఆఫీసర్ పి.వి. ప్రకాష్,కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్,డి.ఎం.సి.శశికళ తదితరులు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి,ఆమె కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## మానసిక ఉల్లాసానికి సంగీతం దోహదం




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 19 : పాటకు వాయిద్య సంగీతం ఆహ్లాదకరంగా ఉండాలని ప్రముఖ సంగీత దర్శకుడు మాధవపెద్ది సురేష్ అన్నారు. రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో సుస్వర వాహిని సాంస్కృతిక కళా సంస్థ నిర్వాహణలో విఖ్యాత గాయకుడు ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం కు స్వర నివాళి అమీన్ పాషా బృందం నివాళులు అర్పించారు. పాషా ప్రవస్తి,పావని, ప్రజ్వలతతో కలసి బహు అరుదైన బాలు యుగళ గీతాలు మధురంగా ఆలపించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాధవపెద్ది సురేష్ మాట్లాడుతూ.. అందరికీ బాలు అంటే అభిమానం కానీ పాషా కు మాత్రం పిచ్చి ప్రేమ అన్నారు. పాషా పాటలో సాహిత్యం స్పష్టం గా వినిపిస్తుందని అదే బాలు కి కూడా ఇష్టం అని వివరించారు. అమీన్ పాషా పాటలకు వాయిద్య బృందం అందించిన సహకారం పాటలను రక్తి కట్టించాయని అభినందించారు.
జీవిత బీమా సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్న సభలో రమా దేవి సమన్వయం చేయగా పద్మిని వ్యాఖ్యానం చేశారు.

## మణికొండలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

మణికొండ మేజర్ న్యూస్ (జూన్ 19)ః కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపి. రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని కాంగ్రెస్ నాయకులు ఆరాధన ఆనాథశ్రమంలో వారికి కావలిసిన నిత్యావసర సరుకులను అందజేసి అక్కడ ఉన్న పిల్లలతో కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్, కార్యానిర్వాహక అధ్యక్షులు కిరణ్‌కుమార్, మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్, కార్యదర్శి అఖిల్‌తో పాటు నాయకులు శ్రవణ్, గణేష్, ఆకాశ్, ఆనాథశ్రమం నిర్వాహకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## యోగా డే ఘనంగా నిర్వహిద్దాం...

మణికొండ మేజర్ న్యూస్ (జూన్ 19)ః యోగా డే ని ఘనంగా నిర్వహిద్దామని మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి అన్నారు. ఈ నెల 21వ తేదిన జరుగ బోయే ప్రపంచ యోగా దినోత్సవాన్ని మణికొండ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించేందుకు పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు నిరంజన్ అధ్యక్ష తన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 21వ తేదిన ఉదయం 7 గంటలకు పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో యోగాలో పాల్గొనాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిల ( మాస్టర్ ప్రదీప్ తో పాటు లు పాల్గొన్నారు.